RNI NO:TELTEL/ 2023/89546




# సూర్య రేఖ

తెలుగు దినపత్రిక

రంగారెడ్డి | సంపుటి : 2 | సంచిక : 380 | పేజీలు : 8 | ఎడిటర్ : ఎం ప్రేమ్‌రాజ్ | శనివారం 29 మార్చి 2025 | వెల : 4/-



## విలేకరులు కావలెను

సమాజంలో మీ కోసం.. మీరు ప్రశ్నించాలని అనుకుంటున్నారా.. అన్యాయాలను అక్రమాలను వెలుగులోకి తీసుకురావాలి అనుకుంటున్నారా.. ఇంతే కాకుండా సామాజిక నైపు ణ్యం.. సాంస్కృతిక అవగాహన..మీ ద్వారా కల్పించాలనుకుంటున్నారా.. అయితే అక్షర పంజా విసరడానికి మీ ముందుకు వచ్చింది సూర్య రేఖ తెలుగు దినపత్రికకు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. ఆసక్తి కలవారు క్రింది నంబరును సంప్రదించగలరు.

సీనియర్లకు ప్రాధాన్యం

సంప్రదించవలసిన నెం : 9397303326


## అత్యంత శక్తిమంతుల జాబితాలో

# సీఎం రేవంత్ రెడ్డి

**2025 సంవత్సరానికి ద ఇండియన్ ఎక్స్‌ప్రెస్ జాబితా**

**వంద మంది అత్యంత శక్తిమంతుల్లో 28వ స్థానం**

**గతేడాదితో పోల్చితే 11స్థానాలు మెరుగైన సీఎం స్థానం**



ఢిల్లీ

తన పరిపాలనా నైపుణ్యం.. ప్రభావవంతమైన రాజకీయంతో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అత్యంత శక్తిమంతమైన నాయకునిగా నిలిచారు. ద ఇండియన్ ఎక్స్‌ప్రెస్ 2025 సంవత్సరానికి సంబంధించి దేశంలోని వివిధ రంగాల్లో అత్యధిక శక్తిమంతులైన 100 మంది ప్రముఖులతో జాబితా విడుదల చేసింది. ఈ జాబితాలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 28వ స్థానం దక్కించుకున్నారు. 2024 సంవత్సరపు జాబితాలో 39 స్థానంలో ఉన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏడాది కాలంలోనే ఏకంగా 11 స్థానాలు ఎగబాకి 28వ స్థానానికి చేరుకోవడం విశేషం. దేశంలో రాజకీయ, వ్యాపార, క్రీడా, వినోద రంగాల్లో అత్యంత ప్రభావవంతమైన వ్యక్తులు ఈ జాబితాలో ఉన్నారు. తెలంగాణ రాష్ట్ర పాలనలో తీసుకువచ్చిన మార్పులు, వ్యూహాత్మక రాజకీయ కార్యకలాపాలు, దేశవ్యాప్తంగా ఇండియా కూటమిలో పోషిస్తున్న ప్రముఖమైన పాత్రతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఈ గుర్తింపు లభించింది. తనదైన దూకుడుతో భారత రాజకీయాల్లో ఆయన చూపుతున్న ప్రభావం, నాయకత్వ లక్షణాలతో ఆయన ర్యాంకు మెరుగుపడింది. ఒక ప్రాంతీయ నాయకుడినే కాకుండా దేశంలోనే అత్యంత శక్తిమంతమైన, చురుకైన ముఖ్యమంత్రుల్లో ఒకరిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆవిర్భవించారు. ఈ జాబితాతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఇండియా కూటమిలోని ఇతర ప్రముఖులైన సీఎంల సరసన నిలిపింది. ప్రాంతీయ అవసరాలను జాతీయ ప్రాధాన్యతలతో సమన్వయం చేయగలిగిన మేధో సంపత్తి, వ్యూహాత్మక దృక్పథం రేవంత్ రెడ్డిని కీలక నాయకునిగా నిలిపేలా చేశాయి. - మిగతా3లో

## పదేండ్ల కేసీఆర్ పాలనలో

# సౌ'భాగ్యనగరం'



- 15 నెలల అసమర్థ కాంగ్రెస్ పాలనలో అ'భాగ్యనగరం'
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్
- హైడ్రా, మూసీ ప్రక్షాళన పేరుతో నగరంలో ఇండ్ల కొనుగోళ్లు తగ్గాయి
- అన్నదాతలే కాదు అమాయక రియల్ వ్యాపారులు కూడా ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి వచ్చింది



## మయన్మార్‌ను కుదిపేసిన భూకంపం

- మయన్మార్‌ను అన్ని విధాలుగా ఆదుకుంటాం : ప్రధాని మోదీ
- భూకంపంపై ప్రధాని మోదీ తీవ్ర దిగ్భ్రాంతి
- మయన్మార్, థాయ్‌లాండ్‌లను భూకంపం కుదిపేసింది
- భూకంపం ధాటికి భవనాలు ఊగాయి
- బహుళజాతి భవనాలు నేల మట్టమయ్యాయి.

## ఇందిరమ్మ ఇండ్ల గ్రౌండింగ్

# వేగవంతం చేయాలి

- బేస్‌మెంట్ పూర్తయిన ఇండ్లకు తక్షణమే చెల్లింపులు
- ఏ గ్రామంలోనూ త్రాగునీటి సమస్య రావొద్దు
- జూన్ చివరినాటికి వరంగల్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ పనులు పూర్తికావాలి
- మడికొండ డంపింగ్ యార్డుకు శాశ్వత పరిష్కారం
- రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి




హైదరాబాద్

పైలట్ గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్ల గ్రౌండింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని , బేస్‌మెంట్ పూర్తయిన ఇండ్లకు తక్షణం చెల్లింపులు జరపాలని వరంగల్ జిల్లా ఇన్ ఛార్జి , రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కలెక్టర్లను ఆదేశించారు. శుక్రవారం సచివాలయం లో వరంగల్ స్మార్ట్ సిటీ పనులు , వరంగల్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, త్రాగునీరు, ఇందిరమ్మ ఇండ్లు తదితర అంశాలపై పంచాయితీ రాజ్ శాఖ మంత్రి శ్రీమతి ధనసరి అనసూయ సీతక్క, అటవీ , దేవాదాయ శాఖ మంత్రి శ్రీమతి కొండా సురేఖ, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డితో కలిసి ఉమ్మడి వరంగల్ జిల్లా సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో ఉమ్మడి వరంగల్ జిల్లా శాసనసభ్యులు, కలెక్టర్లు తదితర అధికారులు పాల్గొన్నారు. - మిగతా3లో

## ఆ ప్రాజెక్ట్‌కు జాతీయ హోదా కల్పించలేం

- తేల్చిచెప్పిన కేంద్ర ప్రభుత్వం
- రంగారెడ్డి ఎత్తిపోతల పథకం జాతీయ ప్రాజెక్టు ప్రతిపాదనలు కేంద్ర ప్రభుత్వం వెనక్కు పంపింది.
- రెండు రాష్ట్రాల మధ్య ప్రస్తుత వివాదం సుప్రీంకోర్టులో ఉందని స్పష్టం
- కృష్ణా ట్రిబ్యునల్2 ఇందుకు సంబంధించిన విచారణ చేపడుతోంది
- ఈ ప్రాజెక్టు టెక్నో ఎకనామిక్ రిపోర్ట్‌ను పరిగణనలోకి తీసుకోవడం సాధ్యం కాదు



ఢిల్లీ:

పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం జాతీయ ప్రాజెక్టు ప్రతిపాదనలను కేంద్ర ప్రభుత్వం వెనక్కు పంపింది. కృష్ణా నదీ జలాల వినియోగంపై రెండు రాష్ట్రాల మధ్య ప్రస్తుత వివాదం సుప్రీంకోర్టులో ఉందని కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసింది. కృష్ణా ట్రిబ్యునల్2 ఇందుకు సంబంధించిన విచారణ చేపడుతోందని కేంద్ర జలశక్తి శాఖ అధికారులు ప్రస్తావించారు. కోర్టు వివాదం నేపథ్యంలో.. ఈ ప్రాజెక్టు టెక్నో ఎకనామిక్ రిపోర్ట్‌ను పరిగణనలోకి తీసుకోవడం సాధ్యం కాదని కేంద్ర జలశక్తి శాఖ తేల్చిచెప్పింది. ఈ నేపథ్యంలో ప్రతిపాదనలు తెలంగాణ రాష్ట్రానికి తిరిగి పంపినట్లు లోక్‌సభలో కేంద్రం తెలిపింది. 2022 సెప్టెంబర్‌లో ప్రాజెక్టుకు జాతీయ హోదా కల్పించాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర జల సంఘానికి ప్రతిపాదనలు పంపిందని కేంద్ర ప్రభుత్వం గుర్తుచేసింది. 2024 డిసెంబర్‌లో ఈ ప్రతిపాదనలు తిప్పి పంపామని కేంద్ర ప్రభుత్వం తెలిపింది. లోక్‌సభలో - మిగతా3లో

## కేంద్రం సంచలనం..

## ఇక మీ మెసెజ్‌లు అన్నీ చదివేస్తారు

- మీ అకౌంట్ ఖాతాలకు వాట్సప్, ఈ మెయిల్‌తోపాటు టెలిగ్రాఫ్‌ను యాక్సెస్ చేసుకోవచ్చు
- ఆదాయపు పన్ను బిల్లు - 2025ను అనుసరించి ఈ తరహా చర్యలు ఉంటాయి
- క్రిప్టోకరెన్సీ వంటి వర్చువల్ ఆస్తులు విస్మరించబడకుండా చూసుకోవడానికి ఇది సహాయపడుతుంది



# కేంద్రం సంచలనం.. ఇక మీ మెసేజ్‌లు అన్నీ చదివేస్తారు

**న్యూఢిల్లీ :** మరికొద్ది రోజుల్లో కొత్త ఆర్థిక సంవత్సరం ప్రారంభం కానుంది. అలాంటి వేళ కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ లోక్‌సభలో కీలక వ్యాఖ్యలు చేశారు. మీ అకౌంట్ ఖాతాలకు వాట్సప్, ఈ మెయిల్‌తోపాటు టెలిగ్రాఫ్‌ను యాక్సెస్ చేసుకోవచ్చని తెలిపారు. అయితే వాటిని ఆదాయపు పన్ను శాఖ అధికారులు ఓ కంట కనిపెడతారని చెప్పారు. ఆదాయపు పన్ను బిల్లు -2025ను అనుసరించి ఈ తరహా చర్యలు ఉంటాయని పేర్కొన్నారు.

గురువారం లోక్‌సభలో ఆమె మాట్లాడుతూ.. ఈ కొత్త బిల్లు వల్ల కొత్త సాంకేతికతతో పన్ను అమలుకు సంబంధించని వివరాలను ఆమె వివరించారు. క్రిప్టోకరెన్సీ వంటి వర్చువల్ ఆస్తులు విస్మరించబడకుండా చూసుకోవడానికి ఇది సహాయపడుతుందన్నారు. డిజిటల్ ఖాతాల నుండి వచ్చే ఆధారాలను అధికారులు కోర్టులో పన్ను ఎగవేతను నిరూపించడంతోపాటు పన్ను ఎగవేత ఖచ్చితమైన మొత్తాన్ని లెక్కించడానికి ఈ ఆధారాలను అందిస్తాయన్నారు.

ఈ బిల్లును ప్రభుత్వం ఎందుకు తీసుకువచ్చిందంటే..?

ఆదాయపు పన్ను చట్టం 1961 స్థానంలో ఆదాయపు పన్ను బిల్లు -2025ను కేంద్రం తీసుకు వచ్చిందని ఈ సందర్భంగా ఆమె గుర్తు చేశారు. ప్రభుత్వం లెక్కల్లో చూపని నగదు, చట్టవిరుద్ధ కార్యకలాపాలను గుర్తించడానికి ఈ బిల్లు అనుమతి ఇస్తుందన్నారు. అక్రమ కార్యకలాపాల కోసం వినియోగిస్తున్న లెక్కల్లో చూపని నగదును గుర్తించేందుకు ఈ బిల్లు ఉపయోగపడుతుందని ఆమె వివరించారు. మొబైల్ ఫోన్లలో ఎన్‌క్రిప్ట్ చేసిన సందేశాలు రూ. 250 కోట్ల లెక్కల్లో లేని నగదును బయటపెట్టాయని గణాంకాలతో సహా ఆమె వివరించారు. అలాగే వాట్సాప్ సందేశాలతో క్రిప్టో ఆస్తులకు సంబంధించిన ఆధారాలు గుర్తించినట్లు తెలిపారు. వాట్సాప్



కమ్యూనికేషన్‌లో రూ. 200 కోట్లు లెక్కల్లో లేని నగదును వెలికి తీయడానికి సహాయ పడిందని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు. ఇక గూగుల్ మ్యాప్స్.. నగదును దాచడానికి తరచు సందర్శించే ప్రదేశాలను గుర్తించడంలో సహాయపడిందని ఆమె వివరించారు. బినామీల ఆస్తి యాజమాన్యాన్ని నిర్ణయించడానికి ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలను సైతం విశ్లేషించామన్నారు. ఈ నూతన బిల్లు ద్వారా అధికారులు ఏమి యాక్సెస్ చేయవచ్చునంటే..

కొత్త బిల్లుతో వాట్సాప్, టెలిగ్రామ్, ఈ మెయిల్ వంటి డిజిటల్ కమ్యూనికేషన్ ప్లాట్‌ఫారమ్‌లను యాక్సెస్ చేసే హక్కును ఆదాయపు పన్ను శాఖ అధికారులకు కల్పిస్తుందని ఆర్థిక మంత్రి వివరించారు. ఇవి కాకుండా అదనంగా, ఆర్థిక లావాదేవీలను దాచడానికి ఉపయోగించే వ్యాపార సాఫ్ట్‌వేర్‌తోపాటు సర్వర్‌లను కూడా ప్రభుత్వం యాక్సెస్ చేస్తుందని స్పష్టం చేశారు. వెల్లడించని ఆదాయం తాలుక వ్యవహారాలను ఈ బిల్లు వెలుగులోకి తీసుకు వస్తుందని ఆమె స్పష్టం చేశారు. ఆదాయపు పన్ను శాఖ సోదాలు, నగదు స్వాధీన సమయంలో.. వర్చువల్ డిజిటల్ స్థలాలను యాక్సెస్ చేయడానికి ఆ శాఖ అధికారులకు అనుమతి ఇస్తుందన్నారు. ఇది ఈ మెయిల్ సర్వర్‌లు, సోషల్ మీడియా ఖాతాలు, ఆన్‌లైన్‌లో పెట్టుబడితోపాటు వాణిజ్య ప్లాట్‌ఫారమ్‌లు, ఆస్తి యాజమానుల వివరాలను నిల్వ చేసే వెబ్‌సైట్‌లను కవర్ చేస్తుందని సోదాహరణగా ఆమె వివరించారు. కొత్త ఆదాయపు పన్ను బిల్లు 2025, ఫిబ్రవరి 13వ తేదీన లోక్ సభలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన సంగతి తెలిసిందే.

# కశ్మీర్ కనుమరుగేనా

భారతదేశానికి తలమానికగా ఉన్న కశ్మీర్ త్వరలోనే కనుమరుగు అవుతుందా..? అక్కడి వాతావరణం చూస్తుంటే అలాగే అనిపిస్తోంది. కశ్మీర్ కింద భూమి అపాయం అంచులో కొట్టుమిట్టాడుతోంది. కాలం గడుస్తున్న కొద్దీ.. కశ్మీర్‌లో పరిస్థితులు ఏవీ కలిసిరావడం లేదు. రాజకీయం, పర్యావరణం.. ఏదీ కశ్మీర్‌ను కాపాడే కండీషన్‌లో లేవు. ఒకవైపు అభివృద్ధి పేరుతో పర్యావరణం పాడైపోతుంటే.. మరోవైపు, భూమిపై పెరుగుతున్న వాతావరణ మార్పు కశ్మీర్ ఊపిరిని స్లోగా మింగేస్తుంది. వెరసి, చల్లని ప్రదేశం కాస్తా సెగలు కక్కుతోంది. కశ్మీర్‌ని చూడని వాళ్లు ఎవరైనా ఉంటే.. త్వరగా వెళ్లి చూసేయండి. ఎందుకంటే, ఇంకొన్ని సంవత్సరాల్లో కశ్మీర్ ఇప్పుడు అనుకుంటున్నంత అద్భుతంగా ఉండకపోవచ్చు. అందమైన మంచు అంతా కరిగిపోయి.. మనం రెగ్యులర్‌గా చూసే కొండలా రాళ్లు రప్పలు మట్టితోనే కనిపించొచ్చు. ఇంకా లేదంటే.. అసలు కొండలన్నీ కూలిపోయి, అల్లకల్లోలంగా మారొచ్చు. పచ్చని భూమి, రహదారులు, వంతెనలన్నీ కుంగిపోయి భారీ గోతులే మిగలొచ్చు. విపరీతమైన భూకంపాలు, దారుణమైన ఉప్పెనలతో కశ్మీర్ కళ తప్పి పోవచ్చుఅవును.. వినడానికి చాలా కష్టంగా ఉన్నా.. జమ్మూ కశ్మీర్ భూమి కింద పెద్ద అపాయం దాగుంది. స్లో పాయిజన్‌లా అది ఆ ప్రాంతంలో భూమి బలాన్ని నీరుగారుస్తుంది. ఫలితంగా.. ఇంకొన్ని సంవత్సరాల్లో జమ్మూ కశ్మీర్, లడఖ్‌లో భూమి ద్రవంగా మారి, కుంగిపోయే ప్రమాదం ఉంది. కశ్మీర్ హిమాలయాల్లో శాశ్వతంగా పరుచుకున్న మంచు ప్రస్తుతం సాధారణం కంటే అత్యంత ఎక్కువగా కరగడం మొదలయ్యింది. ఇది ఒక ప్రత్యేకమైన పర్యావరణ ముప్పుగా మారుతుందని ఇటీవలి అధ్యయనాలు హెచ్చరిస్తున్నాయి.అందంగా పరుచుకున్న ఈ శాశ్వత మంచు కరిగిపోవడం వల్ల.. పర్వత ప్రాంతంలోని 193 కిలో మీటర్ల మేర ఉన్న రోడ్లు.. 2 వేల 415 గృహాలు.. 903 ఆల్పైన్ సరస్సులు.. 8 జలవిద్యుత్ ప్రాజెక్టులకు ముప్పు పొంచి ఉందని ఒక కొత్త అధ్యయనంలో పరిశోధకులు కనుక్కున్నారు. జమ్మూ కశ్మీర్ రాష్ట్రంలోని భూమి కింద కనీసం రెండు సంవత్సరాలుగా నిరంతరం ఘనీభవించిన నేల, అవక్షేపాలు, రాతి మొదలైన వాటితో ఏర్పడిన పెర్మాఫ్రాస్ట్ ఉంది. మంచు గడ్డలా ఘనీభవించిన ఈ భూమిపైన శాశ్వతంగా మంచు కప్పబడి ఉంటుంది. ఈ మంచులో ఎక్కువ భాగం అనేక సహస్రాబ్దాలుగా అలాగే ఉంది.అయితే, ఈ అధ్యయనంలో భాగంగా.. 2002 నుండి 2023 వరకు ఉపరితల ఉష్ణోగ్రతల ఎలా ఉన్నాయో తెలుసుకోడానికి ఉపగ్రహ డేటాను విశ్లేషించగా ఈ విషయం వెల్లడయ్యింది. 21 సంవత్సరాల కాలంలో ప్రతి సంవత్సరానికి 56కి పైగా చిత్రాలను పరిశీలించారు పరిశోధకులు. మొత్తం 11 వందల 76 భూ ఉపరితల ఉష్ణోగ్రత చిత్రాల డేటాసెట్ ద్వారా ఒక




అంచనాకు వచ్చారు. ఈ డేటా మోడిస్ అని పిలిచే టెర్రా, ఆక్వా ఉపగ్రహాలపై ఉన్న నాసా సెన్సార్ నుండి సేకరించింది. అయితే, ఈ చిత్రాల్లో ప్రతి పిక్సెల్ 1 చదరపు కిలో మీటర్ల వైశాల్యాన్ని చూపిస్తుంది. ఈ ప్రకారం.. జమ్మూ కశ్మీర్, లడఖ్ ప్రాంతాల్లోని సుమారు 222,236 పిక్సెల్‌లను విశ్లేషించారు.సాధారణంగా చెట్లు ఎక్కువగా ఉండటం వల్ల సూర్య కిరణాలు శాశ్వత మంచుపై పడి, దాన్ని కరిగించకుండా రక్షిస్తాయి. అలాగే, భూకంపాల వంటి సహజ ప్రక్రియలను నియంత్రిస్తాయి. అయితే, అభివృద్ధి పేరుతో భారీగా ఆనకట్టల నిర్మాణం, రోడ్లు వేయడం, కొండలను తొలుస్తూ టన్నెల్స్ నిర్మించడం, ఈ ప్రాంతంలో భారీగా పెరిగిన పర్యాటకం.. ముఖ్యంగా, 370 రద్దు తర్వాత పెరిగిన రియల్ ఎస్టేట్.. వంటి మౌలిక సదుపాయాల అభివృద్ధి ద్వారా పశ్చిమ హిమాలయాలు ప్రమాదంలో పడినట్లు తెలుస్తోంది. కశ్మీర్ నేలపై ఒత్తిడి పెరుగుతున్న కొద్దీ ఆ ప్రాంతంలోని శాశ్వత మంచు స్థిరత్వం ప్రశ్నార్థకంగా మారిందని అధ్యయనాలు చెబుతున్నాయి.ఇక, సిక్కింలోని దక్షిణ లోనాక్ సరస్సు, అక్టోబర్ 2023లో ఇలాంటి పరిస్థితులలోనే భారీ నాన్-ట్రివియల్ గ్లేషియల్ లేక్ అవుట్‌బస్ట్ ఫ్లడ్‌ని ఎదుర్కొంది. సరస్సు చుట్టూ శాశ్వత మంచుతో నిండిన పదార్థంతో కూడిన మొరైన్‌లు ఉన్నాయి. కాలక్రమేణా, ఉష్ణోగ్రత హెచ్చుతగ్గులు క్షీణించిన ఈ శాశ్వత మంచు వల్ల కొండవాలు పూర్తిగా కూలిపోయింది. ఇలా శాశ్వత మంచు క్షీణత వల్ల భూగర్భ జలాలు, నది నీటి లభ్యత కూడా ప్రతికూల ప్రభావాలకు లోనయ్యే అవకాశం ఉంది. ఇక, రాతి హిమానీనదాల రూపంలో శాశ్వత మంచు, నది ప్రవాహానికి దోహదం చేస్తుంది.కొన్ని ప్రాంతాల్లో అయితే, దాని క్షీణత నదుల మూల ప్రవాహాన్ని కూడా ప్రభావితం చేస్తుంది. అయితే, భారతదేశంలో ఈ ప్రభావాలను ఖచ్చితంగా గుర్తించడానికి సమగ్ర అధ్యయనాలు ఇప్పటి వరకూ జరగలేదు. కాబట్టి, ఈ విషయంపై ఖచ్చితమైన ప్రకటనలు ఇప్పడప్పుడే చేయలేమన్నది పరిశోధకుల అభిప్రాయం. అయితే, ఒక్కటి మాత్రం స్పష్టంగా కనిపిస్తోంది. శాశ్వత మంచుకు వస్తున్న ఈ నష్టం వల్ల కశ్మీర్, లడఖ్ ప్రాంతాల్లో నిర్మిస్తున్న మౌలిక సదుపాయాలకు కూడా ప్రమాదం పొంచి ఉందని తెలుస్తోంది. ఈ శాశ్వత మంచును పరిరక్షించడం కోసం ఇప్పటికే ప్లాన్ చేసిన రోడ్లను ఆపకపోయినప్పటికీ.. భవిష్యత్‌లో ప్లాన్ చేసే నిర్మాణాలను శాశ్వత మంచు ఉన్న ప్రదేశాల్లో నిర్మించకపోవడం మంచిదని నిపుణులు సూచిస్తున్నారు. అలాగే, పర్యావరణ పరంగా పెళుసుగా ఉండే ప్రాంతాల్లో స్థిరమైన నిర్మాణాలు చేపట్టకపోవడం మంచిదని అంటున్నారు. ఇక, జలవిద్యుత్ విద్యుత్ ప్రాజెక్టుల వంటి భారీ ప్రాజెక్టులకు పర్యావరణ ప్రభావాలు ఎలా ఉంటాయనే అంచనాలు వేస్తున్నప్పటికీ.. అవి నాన్-ట్రివియల్ గ్లేషియల్ లేక్ అవుట్‌బస్ట్ ఫ్లడ్‌కి, ఇతర క్రయోస్పిరిక్ ప్రమాదాలను తెస్తాయా లేదా అనేది కూడా పరిశీలించాలనే సూచనలు ఉన్నాయి. ఎందుకంటే, గతంలో జరిగిన పెద్ద విపత్తుల తర్వాతే ఈ శాశ్వత మంచు సంబంధిత ప్రమాదాల గురించి అవగాహన పెరిగింది. గతంలో, నాన్-ట్రివియల్ గ్లేషియల్ లేక్ అవుట్‌బస్ట్ ఫ్లడ్‌లు ప్రధానంగా నేపాల్‌లో సంభవించేవి. అయితే, కేదార్‌నాథ్ విపత్తు, దక్షిణ లోనాక్ సరస్సు విస్ఫోటనం, లడఖ్‌లో జరిగిన సంఘటనలు ఇప్పుడు మరింత అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్నాయి.రాబోయే ప్రమాదాన్ని తగ్గించడానికి.. పరిశోధకులు చెబుతున్న సూచనలు పాటించడం చాలా కీలకమని నిపుణులు అంటున్నారు. ముఖ్యంగా శాశ్వత మంచు ఉన్న ప్రదేశాల్లో దీన్ని తక్షణమే అమలు చేయాల్సిన పరిస్థితి ఉంది. ఎందుకంటే, శాశ్వత మంచు అధికంగా ఉన్న ప్రాంతాలలోని ఇళ్లు.. పలు స్థాయిల్లో ప్రమాదం ఎదుర్కొనే అవకాశం ఉంది. లడఖ్‌లో, శాశ్వత మంచు ఉన్న నిటారైన కొండవాలుల్లో ఇళు ఎక్కువగా ఉన్నాయి.వీటికి ప్రమాద తీవ్రత ఎక్కువగా ఉండొచ్చు. అలాగే, లడఖ్‌లోని మిలటరీ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కూడా ప్రమాదంలో ఉన్నాయి. కాబట్టి, కశ్మీర్, లడఖ్‌లో ఇలాంటి పరిస్థితి ఏర్పడటం జాతీయ భద్రతకు కూడా ఆందోళనలను కలిగిస్తోంది. ఈ ప్రాంతంలో.. అనేక వ్యూహాత్మక రోడ్లు.. శాశ్వత మంచు మండలాల గుండా వెళతాయి. అలాంటి చోట.. శాశ్వత మంచు కరిగిపోతే.. రోడ్లు కుంగిపోయి కనెక్టివిటీకి కూడా తీవ్రమైన అంతరాయాలు ఏర్పడతాయనడంలో సందేహం లేదు.ఈ డేటా లాగర్లు ఉపగ్రహ డేటాను క్రమపద్ధతిలో విశ్లేషించడంలో.. ఏవైనా మార్పులు ఉంటే వాటిని గుర్తించడంలో కూడా సహాయపడతాయి. శాశ్వత మంచును పర్యవేక్షించడంలో ఇవి మరింత ఖచ్చితమైన సమాచారాన్ని అందిస్తాయి. కాబట్టి, కేంద్ర పాలిత ప్రాంతంగా ఉన్న జమ్మూ కశ్మీర్, లడఖ్ ప్రాంతాల్లో ప్రభుత్వం దీని దిశగా చర్యలు చేపట్టాలని నిపుణులు సూచిస్తున్నారు. అలాగే, పర్యావరణాన్ని కాపాడుకోడానికి అవసరమైన ప్రణాళికల రూపకల్పన చేయాలని కూడా చెబుతున్నారు.

## జస్టిస్ వర్మ బదిలీని నోటిఫై చేసిన కేంద్రం

**న్యూఢిల్లీ:** పెద్ద ఎత్తున తన నివాసంలో నోట్ల కట్టలు కనిపించిన ఆరోపణలు ఎదుర్కొంటున్న జస్టిస్ యశ్వంత్ వర్మ వ్యవహారంలో మరీ కీలక పరిణామం చోటు చేసుకుంది. దీనిపై ఒకవైపు సీజేఐ ఏర్పాటు చేసిన కమిటీ విచారణ జరుపుతుండగానే, అలహాబాద్ హైకోర్టుకు ఆయనను బదిలీ చేస్తూ సుప్రీంకోర్టు కొలీజియం ఇటీవల తీసుకున్న నిర్ణయాన్ని కేంద్ర ప్రభుత్వం శుక్రవారంనాడు నోటిఫై చేసింది. భారత రాజ్యాంగంలోని 222వ నిబంధనలోని క్లాజ్ వన్ ద్వారా రాష్ట్రపతి తనకు సంక్రమించిన అధికారాలను ఉపయోగించుకుని భారత ప్రధాన న్యాయమూర్తితో సంప్రదింపులు జరిపి, ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ యశ్వంత్ వర్మను అలాహాబాద్ హైకోర్టుకు బదిలీ చేయాలనే సిఫారసు ఆమోదించారని ఆ ఉత్తర్వు తెలిపింది. జస్టిస్ వర్మ అలాహాబాద్ హైకోర్టులో బాధ్యతలు స్వీకరించాలని ఆదేశించినట్టు పేర్కొంది. జస్టిస్ వర్మపై ఆరోపణల దుమారం నేపథ్యంలో ఆయనను తిరిగి అలహాబాద్ హైకోర్టుకు బదిలీ



చేయాలని సుప్రీంకోర్టు కొలీజియం ఇటీవల సిఫారసు చేసింది. అయితే ఈ నిర్ణయంతో అలబాహాద్ హైకోర్టు బార్ అసోసియేషన్ విభేదించింది. జస్టిస్ వర్మను అలహాబాద్ హైకోర్టుతో సహా దేశంలోని ఏ కోర్టుకు బదిలీ చేయరాదని, ఆయనపై ఉన్న అభియోగాలపై పూర్తి స్థాయి దర్యాప్తు జరపాలని, అభిశంసన చేపట్టాలని, ఆయన పాత కేసుల్లో తీర్పులను కూడా తిరగదోడాలని హైకోర్ట్ బార్ అసోసియేషన్ డిమాండ్ చేసింది. ఈ క్రమంలోనే జస్టిస్ వర్మపై ఎఫ్ఐఆర్ నమోదు చేయాలంటూ దాఖలైన పిటిషన్‌ను సుప్రీంకోర్టు ధర్మాసనం శుక్రవారంనాడు కొట్టివేసింది. ఈ వ్యహహారంపై సుప్రీంకోర్టు త్రిసభ్య కమిటీ విచారణ జరుపుతున్నందున ఈ దశలో ఎఫ్ఐఆర్ నమోదుకు ఆదేశించలేమని స్పష్టం చేసింది. ఈ పరిణామాల నేపథ్యంలో అలహాబాద్ హైకోర్టుకు జస్టిస్ వర్మ బదిలీని కేంద్ర నోటిఫై చేయడం ప్రాధాన్యత సంతరించుకుంది.

## మయన్మార్‌ను కుదిపేసిన భూకంపం



**ఢిల్లీ :** మయన్మార్‌ను కుదిపేసిన భూకంపంపై ప్రధాని మోదీ తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. మయన్మార్‌ను అన్ని విధాలుగా ఆదుకునేందుకు సిద్ధంగా ఉందని ప్రకటించారు. మయన్మార్, థాయ్‌లాండ్‌లను భూకంపం కుదిపేసింది. భూకంపం ధాటికి భవనాలు ఊగాయి. బహుళజాతి భవనాలు నేల మట్టమయ్యాయి. ఓ భవనం కూలడంతో శిథిలాల కింద 50 మంది చిక్కుకున్నారు. నేల మట్టమైన భవనాల కింద వేలాది మంది ఉన్నట్లు అధికారులు అంచనా వేస్తున్నారు. భారీ భూకంపంతో వేలాది భారీ నిర్మాణాలు నేల మట్టమయ్యాయి. భారీ ఆస్తి నష్టం సంభవించింది. ముఖ్యంగా మయన్మార్‌లో వరుసగా స్వల్ప వ్యవధిలో రిక్టర్ స్కేలుపై 7.7,6.4 భూకంప తీవ్రత నమోదైంది. ఆ భూకంపంపై ప్రధాని మోదీ ద్రిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. మయన్మార్‌ను ఆదుకునేందుకు భారత్ సిద్ధంగా ఉందని తెలిపారు. అందరి భద్రత, శ్రేయస్సు కోసం ప్రార్థిస్తున్నట్లు ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. భూకంపం ప్రభావం నేపథ్యంలో మయన్మార్, థాయిలాండ్ దేశాలతో కేంద్రం సంప్రదింపులు జరుపుతుంది. అవసరమైన సహాయాన్ని అందించేందుకు సిద్ధమైంది.

భూమి లోపల.. పది కిలోమీటర్ల మేర భూకంపం

మయన్మార్ వాయువ్య భాగమైన సాగైంగ్‌కు 16కిలోమీటర్ల దూరంలో 10కిలోమీటర్ల లోతులో భూకంపం సంభవించినట్లు యునైటెడ్ స్టేట్స్ జియోలాజికల్ సర్వే తెలిపింది. మయన్మార్‌లో గతంలో కూడా సాగైంగ్‌కు భూకంపాలు సంభవించిన చరిత్ర ఉంది. ఈసారి కూడా అదే ప్రాంతంలో భూకంపం రావడం గమనార్హం.

## ట్రంప్ మరో సంచలన నిర్ణయం



**న్యూఢిల్లీ :** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తన 2.0 పాలనలో దూకుడు ప్రదర్శిస్తున్నారు. సంచలన నిర్ణయాలతో అమెరికన్లను, ప్రపంచ దేశాలను భయపెడుతున్నారు. ఇప్పటికే చైనా, కెనడా, మెక్సికోపై సుంకాలు పెంచారు. ఏప్రిల్ 2 నుంచి ప్రపంచ దేశాలన్నింటిపై సుంకాలు విధిస్తామన్నారు. ఇప్పుడు దిగుమతి కార్లపైనా సుంకాలు విధించాలని నిర్ణయించారు.అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి సంచలన నిర్ణయం తీసుకున్నారు. విదేశాల్లో తయారై యూఎస్‌లోకి దిగుమతయ్యే అన్ని కార్లపై 25 శాతం సుంకం విధిస్తున్నట్లు బుధవారం వైట్‌హౌస్‌లో ప్రకటించారు. ఈ నిర్ణయం ఏప్రిల్ 2 నుంచి అమల్లోకి రానుంది. 'అమెరికాలో తయారుకాని కార్లపై 25% సుంకం విధిస్తున్నాం. ఇది శాశ్వత చర్య. ఇక్కడ తయారయ్యే వాహనాలపై మాత్రం సుంకాలు ఉండవు. ఈ నిర్ణయం మా ఆర్థిక వృద్ధిని పెంచి, ఇప్పటివరకూ చూడని అభివృద్ధిని సాధిస్తుంది' అని ట్రంప్ వెల్లడించారు. ఈ ప్రకటనలో చైనాపై ప్రత్యేక దృష్టి సారించారు. చైనా నుంచి దిగుమతయ్యే వస్తువులపై తొలుత 10 శాతం సుంకం విధించిన ట్రంప్, ఆ తర్వాత దాన్ని 20 శాతానికి పెంచారు. ఇప్పుడు చైనాకు ఓ ఆసక్తికర ఆఫర్ ప్రకటించారు. ప్రముఖ షార్ట్ వీడియో యాప్ టిక్‌టాక్‌ను విక్రయిస్తే, సుంకాలను తగ్గించే అవకాశం ఉందని, అవసరమైతే ఒప్పంద గడువును కూడా పొడిగిస్తామని విలేకరులతో చెప్పారు. టిక్‌టాక్‌పై అమెరికా ఇటీవల నిషేధం విధించిన సంగతి తెలిసిందే. యూఎస్ నిబంధనలకు కట్టుబడనందుకు జనవరి గూగుల్, ఆపిల్ ప్లే స్టోర్ల నుంచి ఈ యాప్‌ను తొలగించాయి. అయితే, ట్రంప్ నిషేధ అమలును వాయిదా వేయడంతో టిక్‌టాక్ మళ్లీ యాప్ స్టోర్లలో అందుబాటులోకి వచ్చింది. అమెరికాలో దీనికి 170 మిలియన్ల మంది వినియోగదారులు ఉన్నారు. టిక్‌టాక్ కొనుగోలు గురించి ఎలాన్ మస్క్ పేరు వార్తల్లో వచ్చినా, ఆయన దాన్ని తోసిపుచ్చారు.ట్రంప్ ఇటీవల 'సావరిన్ వెల్త్ ఫండ్' సృష్టించాలని ట్రెజరీ, వాణిజ్య విభాగాలను ఆదేశించారు. ఈ ఫండ్‌తో టిక్‌టాక్‌ను కొనుగోలు చేసే అవకాశం ఉందని సూచించారు. ఈ నిర్ణయాలు అమెరికా ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడంతో పాటు, వాణిజ్య విధానంలో ట్రంప్ దూకుడును చాటుతున్నాయి.

## అమెరికా, భారత్ మధ్య చర్చలు

**న్యూఢిల్లీ :** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించిన పరస్పర సుంకాలు ఏప్రిల్ 2 నుంచి అమల్లోకి రానున్న నేపథ్యంలో, భారత్?అమెరికా మధ్య వాణిజ్య ఒప్పందంపై చర్చలు బుధవారం దిల్లీలో ప్రారంభమయ్యాయి. ఈ చర్చల్లో అమెరికా ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. భారత్‌ను చైనా, కెనడా, మెక్సికోలతో పోల్చి చూడబోమని యూఎస్ స్పష్టం చేసింది. ఈ దేశాలతో కరెన్సీ అవకతవకలు, అక్రమ వలసలు, భద్రతా సమస్యలు ఉన్నప్పటికీ, భారత్‌తో కేవలం సుంకాల సమస్య మాత్రమే ఉందని పేర్కొంది. ఈ సమస్యను ఇరు దేశాలు సామరస్యపూర్వకంగా పరిష్కరించుకోవాలని భావిస్తున్నాయి. ఈ చర్చల కోసం వాషింగ్టన్‌వాణిజ్య అధికారి బ్రెండన్ లించ్ తన బృందంతో భారత్‌కు చేరుకున్నారు. శుక్రవారం నాటికి ఇరు దేశాలు ఒక ఒప్పందానికి చేరుకునే అవకాశం ఉంది. ఈ ఒప్పందం రెండు దేశాలకు సంతృప్తికరంగా ఉంటుందని అధికారులు ఆశాభావం వ్యక్తం చేశారు. ఇదే సమయంలో, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఏప్రిల్‌లో వాషింగ్టన్‌కు పర్యటించనున్నారు. ఈ పర్యటనలో సుంకాలు, వాణిజ్యం, ఆర్థిక సంబంధాల బలోపేతంపై చర్చలు జరగనున్నాయి.ట్రంప్ రెండోసారి అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి, మిత్ర దేశాలు, శత్రు దేశాలతో సంబంధం లేకుండా సుంకాలు విధిస్తున్నారు. భారత్ తమ వస్తువులపై భారీ సుంకాలు విధిస్తోందని ఆరోపిస్తూ, ఏప్రిల్(ంజూతీతిశ్రీ) నుంచి ప్రతీకార సుంకాలు అమలు చేయనున్నట్లు ప్రకటించారు. ఈ నేపథ్యంలో కేంద్ర వాణిజ్య మంత్రి పీయూష్ గోయల్‌ఇటీవల అమెరికా పర్యటనలో యూఎస్ వాణిజ్య ప్రతినిధులతో చర్చలు జరిపారు. సుంకాల తగ్గింపు, ద్వైపాక్షిక వాణిజ్యాన్ని మెరుగుపరచడంపై దృష్టి సారించారుప్రధాని నరేంద్ర మోదీ ఇటీవలి అమెరికా పర్యటనలో ట్రంప్‌తో దౌత్య, వాణిజ్య, రక్షణ అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా ట్రంప్, సుంకాల విషయంలో ఎవరికీ మినహాయింపు లేదని, భారత్ అమెరికా దిగుమతులపై అధిక పన్నులు విధిస్తోందని, ఇకపై తాము కూడా అదే విధంగా వ్యవహరిస్తామని స్పష్టం చేశారు. ఈ చర్చలు ఇరు దేశాల మధ్య వాణిజ్య సంబంధాలను మరింత బలోపేతం చేసే దిశగా అడుగులు వేస్తున్నాయి.

# ఇందిరమ్మ ఇండ్ల గ్రౌండింగ్ వేగవంతం చేయాలి

-మొదటిపేజీ తరువాయి

ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ఈ ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యతా అంశమని దీనిని దృష్టిలో పెట్టుకొని కలెక్టర్లు పనిచేయాలని సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులకు ప్రభుత్వం నాలుగు విడతలలో చెల్లింపులు చేస్తుందని, మొదటి విడతలో బేస్ మెంట్ లెవెల్ పూర్తయిన ఇండ్లకు లక్ష రూపాయిలు ఇస్తుందని, బేస్ మెంట్ పూర్తయిన ఇండ్ల వివరాలను హౌసింగ్ విభాగానికి పంపిస్తే తక్షణమే చెల్లింపులు చేస్తామని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల సర్వేలో ఇండ్ల స్థలాలు లేని అర్హత కలిగిన లబ్దిదారులకు ఇప్పటివరకు కేటాయించని 2 బిహెచ్‌కే ఇండ్లను కేటాయించాలని అలాగే మొండి గోడలతో ఉన్న ఇండ్లను పూర్తిచేయడానికి కాంట్రాక్టర్ ముందుకు రాని పక్షంలో లబ్దిదారులే ఆ ఇండ్లను పూర్తిచేసుకోవడానికి అవసరమైన ఆర్ధిక సహాయాన్ని ప్రభుత్వమే చెల్లిస్తుందని తెలిపారు. దీనిని దృష్టిలో పెట్టుకొని లబ్దిదారులను ఎంపిక చేసి ఇండ్లను కేటాయించాలని సూచించారు. వేసవి కాలంలో ఏ గ్రామంలో పట్టణంలోగానీ త్రాగునీటి సమస్య రాకుండా చర్యలు తీసుకోవాలి. ప్రధానంగా జిల్లా కలెక్టర్లు ఈ అంశానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా అధికారులతో సమన్వయం చేసుకొని అధికారులు వారంలో మూడు రోజులు గ్రామాల్లో పర్యటించాలని సూచించారు. వచ్చే మూడు నెలలు చాలా కీలకమని ప్రజలకు ఎక్కగా త్రాగునీటి గురించి ఇబ్బంది కలగకుండా నీళ్లు రావడం లేదన్న విమర్శ రాకుండా పనిచేయాలన్నారు. నీటికొరత ఉన్న ప్రాంతాలలో ట్యాంకర్ల ద్వారా త్రాగునీరు సరఫరా చేయడం, చెడిపోయిన బోర్లు, హ్యాండ్ పంప్ లను తక్షణం మరమ్మతులు చేపట్టాలని సూచించారు. వరంగల్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ భవన



నిర్మాణ పనులను రెండు నెలల్లో పూర్తిచేసి ఆ తర్వాత మరో నెలరోజుల్లో వైద్య సేవలకు అవసరమైన పరికరాలను అమర్చి జూన్ చివరినాటికి ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చేలా చర్యలు తీసుకోవాలి. ఈ ఆసుపత్రి అందుబాటులోకి వస్తే ఉత్తర తెలంగాణ ప్రజలకు అత్యాధునిక వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయన్నారు. మడికొండ డంపింగ్ యార్డు సమస్యకు వారం రోజుల్లో తాత్కాలిక పరిష్కారం చూపించి ఆ తర్వాత శాశ్వత పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. దీనికి సంబంధించి సిడిఎంఎ డైరెక్టర్ శ్రీదేవిని స్వయంగా అక్కడ పర్యటించి పరిష్కార మార్గాలను సూచించాలని ఆదేశించారు. వరంగల్, కరీంనగర్ రహదారి ప్రాంతంలో శాశ్వత డంపింగ్ యార్డు కోసం 150 నుంచి 200 ఎకరాల భూమిని సేకరించాలని కలెక్టర్లను ఆదేశించారు. వరంగల్ భద్రకాళి చెరువు పూడికతీత పనులను ఎట్టిపరిస్థితులలోను వర్షాకాలం ప్రారంభమయ్యేలోపు పూర్తిచేయాలన్నారు. వరంగల్ స్మార్ట్ సిటీ పనుల విషయంలో అధికారులు ప్రణాళికా బద్ధంగా వ్యవహరించాలని సూచించారు. ఈ సమావేశంలో శాసనసభ్యులు కడియం శ్రీహరి, నాయని రాజేందర్, యశస్విని రెడ్డి, దొంతి మాధవరెడ్డి, నాగరాజు, మురళీనాయక్, రామచంద్ర నాయక్, రేవూరి ప్రకాష్‌రెడ్డి, గండ్ర సత్యనారాయణ, ఎమ్మెల్సీ బసవరాజు సారయ్య, వరంగల్ మేయర్ గుండు సుధారాణి, మున్సిపల్ శాఖ ముఖ్య కార్యదర్శి దానకిశోర్, ఆర్ అండ్ బి సెక్రెటరీ హరిచందన, కుటుంబ సంక్షేమ శాఖ కమీషనర్ కర్ణన్ తదితరులు పాల్గొన్నారు.

# కేబినెట్‌కు ఎస్సీ వర్గీకరణ గండం

**హైదరాబాద్ :** తెలంగాణ క్యాబినెట్ విస్తరణకు కాంగ్రెస్ అధిష్ఠానం గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. ఎవరెవరికి బెర్తులు దక్కబోతున్నాయో పేర్లు కూడా ప్రకటిస్తారంటూ ప్రచారం జరుగుతోన్న వేళ క్లైమాక్స్‌లో ట్విస్ట్ రేంజ్‌లో..హస్తం పార్టీలో మాల,మాదిగల పంచాయితీ షురూ అయింది. ఇప్పటికే మాలలకు పలు పదవులు ఇచ్చారని, మళ్లీ వారికే ఇస్తామంటే ఎలా అంటూ అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నారు మాదిగ వర్గం ఎమ్మెల్యేలు. తమ వర్గానికి కూడా అవకాశం ఇవ్వాలంటూ ప్రయత్నాలను ముమ్మరం చేస్తున్నట్టు తెలుస్తోంది. ఈ క్రమంలో పలువురు మాదిగ వర్గం ఎమ్మెల్యేలు అధిష్ఠానం పెద్దల దగ్గర విన్నవించేందుకు ఢిల్లీకి వెళ్తున్నట్లు టాక్. ఇప్పటికే ఏఐసీసీ చీఫ్ మల్లిఖార్జున ఖర్గే, ఏఐసీసీ అగ్రనేతలు రాహుల్, కేసీ వేణుగోపాల్‌తో పాటు రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్‌కు లేఖ రాశారు కాంగ్రెస్ ఎస్సీ ఎమ్మెల్యేలు. అడ్లూరి లక్ష్మణ్, కవ్వంపల్లి సత్యనారాయణ, వేముల వీరేశం,మందుల సామేలు, కాలే యాదయ్య లాంటి శాసనసభ్యులు..క్యాబినెట్‌లో మాదిగలకు అవకాశం కల్పించాలని డిమాండ్ చేస్తున్నారు.కాంగ్రెస్‌లో మాల సామాజిక వర్గానికి పదవులు ఎక్కువగా ఇచ్చారనే చర్చ ఉన్ననేపథ్యంలో వారికి ఇంకా ఎన్ని పదవులు ఇస్తారని మాదిగ ఎమ్మెల్యేలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే ఆ వర్గానికి ఓ మంత్రి పదవి స్పీకర్ పోస్ట్ ఇచ్చారని..ఎస్సీ కోటాలో మూడు లోక్‌సభ సీట్లు ఉంటే రెండు మాలలకే ఇచ్చారని అభ్యంతరం తెలుపుతున్నారు.అంతేకాదు.. లేటెస్ట్‌గా ఎమ్మెల్సీ కోటా ఎమ్మెల్సీల్లోనూ మాల వర్గానికే అవకాశం ఇచ్చారని ..ఈసారి తమకు కచ్చితంగా క్యాబినెట్‌లో చోటు కల్పించాలని కోరుతున్నారట.అయితే చెన్నూరు ఎమ్మెల్యే వివేక్‌కు మంత్రివర్గంలో చోటు కల్పిస్తారన్న ప్రచారం జరుగుతుండటంతోనే మాదిగ ఎమ్మెల్యేలు అలర్ట్ అయినట్లు తెలుస్తోంది. ఒకే కుటుంబంలో రెండు ఎమ్మెల్యే పదవులు, ఒక ఎంపీ పదవి ఇవ్వడమే కాక మళ్లీ మంత్రి పదవి ఇస్తే ప్రజలకు, పార్టీ క్యాడర్‌కు తప్పుడు సంకేతాలు వెళ్తాయని అంటున్నారట మాదిగ వర్గం ఎమ్మెల్యేలు.అయితే మొన్నటి వరకు మాల, మాదిగల మధ్య వర్గీకరణ గొడవ నడిచింది. ఈ నేపథ్యంలో మాదిగలు లక్ష డప్పులతో నిరసన తెలిపేందుకు ప్లాన్ చేశారు. అంతలోపే మాలల సభలు నిర్వహించారు వివేక్. ఆయనలా సభలు పెట్టడం..మాదిగ వర్గం ప్రజా



ప్రతినిధులకు నచ్చలేదు. అదే టైమ్‌లో కాంగ్రెస్ పార్టీలో మాల వర్సెస్ మాదిగా పంచాయితీ పీక్ లెవల్‌కు చేరింది.ఒకానొక టైమ్‌లో వివేక్ టార్గెట్‌గా పలువురు మాదిగ వర్గానికి చెందిన నేతలు విమర్శల దాడి చేశారు. ఆ తర్వాత తెలంగాణ సర్కార్ ఎస్సీ వర్గీకరణకు ఓకే చెప్పడంతో వివాదం ముగిసిందనుకున్నారు. ఇంతలోనే మంత్రివర్గ విస్తరణ జరగబోతోందన్న ప్రచారంతో పాటు..ఎమ్మెల్యే వివేక్ పేరు మంత్రి పదవి రేసులో తెరమీదకు రావడంతో మాదిగ వర్గం ఎమ్మెల్యేలు గళమెత్తడం చర్చనీయాంశంగా మారింది.ఇక మాల, మాదిగ పంచాయితీ ఇలా ఉంటే..మైనార్టీ కోటా కింద మంత్రివర్గంలో ఓ బెర్త్ కల్పించాలని భావిస్తున్నారట. ఎమ్మెల్సీ అమీర్ అలీ ఖాన్‌కు అవకాశం ఇవ్వాలని అనుకుంటున్నారట. అయితే అమీర్ అలీ ఖాన్‌కు ఎంఐఎం చీఫ్ అసదుద్దీన్‌తో సఖ్యత లేదని..అమీర్‌కు మంత్రి పదవి ఇస్తామంటే అసద్ అభ్యంతరం తెలుపుతున్నారని ప్రచారం జరుగుతోంది. దీంతో ఎంఐఎంతో గ్యాప్ పెంచుకోవడం ఎందుకని..మైనార్టీ కోటాలో క్యాబినెట్‌లోకి ఇప్పుడు ఎవరినీ తీసుకోవద్దని భావిస్తున్నారట సీఎం రేవంత్.మైనార్టీ కోటాలో అజారుద్దీన్‌తో పాటు నాంపల్లి నేత ఫిరోజ్ ఖాన్ పేర్లు వినిపిస్తున్నా..ఫిరోజ్‌ఖాన్ అంటే కూడా అసద్‌కు పొసగదు. ఇక అజారుద్దీన్‌ను మంత్రివర్గంలోకి తీసుకోవాలంటే ఆయనను ఎమ్మెల్సీ చేయాల్సి ఉంటుంది. ఇదంతా అయ్యే పని కాదని..ప్రస్తుతానికి మైనార్టీ కోటా మ్యాటర్ పక్కాకు పెట్టాలని అనుకుంటున్నారట. దాంతో మైనార్టీ వర్గం నేతల నుంచి అసంతృప్తి, అభ్యంతరాలు వ్యక్తం అవుతున్నట్లు తెలుస్తోంది. ఆల్మోస్ట్ కంప్లీట్ అయిపోయిందనుకున్న క్యాబినెట్ విస్తరణ.. ఈ రెండు వర్గాల అభ్యంతరాలతో మళ్లీ మొదటికి వస్తుందా అనే చర్చ జరుగుతోంది. మైనార్టీ కోటాలో ఎవరినీ తీసుకోకపోయినా..లేక వివేక్‌కు లాస్ట్ మినిట్‌లో మినిస్ట్రీ మిస్ అయినా..అసంతృప్తి తప్పదని అంచనా వేస్తున్నారట. క్యాబినెట్ విస్తరణ ఎపిసోడ్ క్లైమాక్స్‌కు చేరిన వేళ వస్తున్న అభ్యంతరాలను..కాంగ్రెస్ పెద్దలు, అధిష్టానం ఎలా సెట్ చేస్తారో చూడాలి మరి.

# అప్పులపై కాంగ్రెస్ అబద్దాల తిప్పలు

**హైదరాబాద్ :** అప్పులపై కాంగ్రెస్ పార్టీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తప్పుడు ప్రచారం చేయడానికి ఎన్ని తిప్పలు పడుతున్నా పటాపంచలువుతున్నాయని బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత స్పష్టం చేశారు. అప్పులపై కాంగ్రెస్ పార్టీ దుష్ప్రచారం పార్లమెంటు సాక్షిగా బయటపడిందని తెలిపారు. రాష్ట్ర అప్పులు మొత్తం రూ. 4 లక్షల 42 వేల కోట్లు అని పార్లమెంటులో కేంద్ర ప్రభుత్వం ప్రకటించిందని, కానీ సీఎం రేవంత్ రెడ్డి మాత్రం దాన్ని రెండింతలు చేసి రూ 8 లక్షల కోట్లు అప్పులు చేశామని దుష్ప్రచారం చేస్తున్నారని ధ్వజమెత్తారు.శుక్రవారం నాడు సహచర ఎమ్మెల్సీలతో కలిసి బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత శాసన మండలి ఆవరణలో విలేకరులతో మాట్లాడారు.అబద్దాలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ... ఇప్పటికైనా నిజాలు చెప్పాలని సూచించారు. అబద్దాలు చెబుతున్నామని కాంగ్రెస్ పార్టీ ఒప్పుకుంటే మర్యాదగా ఉంటుందని, లేదంటే ప్రజలే తగిన బుద్ధి చెబుతారని స్పష్టం చేశారు. 15 నెలల్లోనే కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన భారీ అప్పులపై ప్రజల దృష్టిని మళ్లించడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాజకీయ నాటకాలకు తెరలేపారని మండిపడ్డారు.కాళేశ్వరం బ్యారేజీలు కూలిపోతాయన్నదానిలో వాస్తవం లేదని స్వయంగా ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి శాసన సభలో చెప్పారని, మరి ఆ ప్రాజెక్టులను వినియోగించుకొని సాగుకు నీళ్లు ఎందుకు ఇవ్వడం లేదని



ప్రశ్నించారు. పంటలు ఎండిపోతున్నా కూడా పంతానికి పోయి రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం కన్నీళ్లు మిగిలిస్తున్నదని విమర్శించారు. నీళ్లు ఇవ్వగలిగి ఇవ్వకపోవడం కాంగ్రెస్ ప్రభుత్వం వైఫల్యం కాదా ? అని నిలదీశారు.ఏప్రిల్ 27న ఎల్కతుర్తి వద్ద బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవం జరుగుతుందని, మహాకుంభమేళ తరహాలో జరగబోయే రజతోత్సవ సభలో పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొనాలని ఎమ్మెల్సీ కవిత పిలుపునిచ్చారు. తెలంగాణ చరిత్రలో బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవం చిరస్థాయిగా నిలుస్తుందని తెలిపారు. ఇక శాసన మండలిలో ప్రజల గొంతుకగా బీఆర్ఎస్ వ్యవహరించిందని, సమన్వయంతో అన్ని అవకాశాలను వాడుకొని ప్రభుత్వాన్ని ప్రశ్నించామని వివరించారు. అన్ని చర్చల్లో పాల్గొని కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టామని, ప్రజలు, రైతులు, మహిళలు వంటి అన్ని సమస్యలపై గళమెత్తామని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీల అమలుపై ప్రతీ రోజూ వినూత్న రీతిలో నిరసనలు తెలియజేశామని, కేసీఆర్ పై ముఖ్యమంత్రి చేసిన అనుచిత వ్యాఖ్యలపై కూడా సభలో నిరసన తెలిపామని గుర్తు చేశారు. ఫీజు రియింబర్స్ మెంట్ పై మేము చేసిన పోరాటానికి దిగొచ్చిందని, ఎప్పటికప్పుడు ఫీజు రియింబర్స్ మెంట్ నిధులను విడుదల చేస్తామని మండలి సాక్షిగా ముఖ్యమంత్రి ప్రకటించారని, ఈ ప్రకటన అమలయ్యే వరకు ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూనే ఉంటామని స్పష్టం చేశారు.ఈ సమావేశాలు రాష్ట్ర చరిత్రలో నిలిచిపోతాయని, ఈ సమావేశాల్లో బీసీ రిజర్వేషన్ల బిల్లులు, ఎస్సీ వర్గీకరణ బిల్లు ఆమోదం పొందాయని, ఆ బిల్లులు రావడానికి బీఆర్ఎస్ పార్టీ కృషి ఫలితం ఎంతో ఉందని వివరించారు. అసెంబ్లీ సాక్షిగా మహిళలను ఉద్దేశించి పరుషపదజాలంతో ముఖ్యమంత్రి అసభ్యకరంగా మాట్లాడారని, ముఖ్యమంత్రి వ్యాఖ్యలు చరిత్రలో నల్ల మరకగా ఉండిపోయిందని తెలిపారు. ప్రజాక్షేత్రంలో ప్రభుత్వ వైఫల్యాలపై పోరాటం చేస్తూనే ఉంటామని, కాంగ్రెస్ మోసాలను ఎండగడుతూనే ఉంటామని ఎమ్మెల్సీ కవిత ప్రకటించారు.

## ఆ ప్రాజెక్ట్‌కు జాతీయ హోదా కల్పించలేం..

-మొదటిపేజీ తరువాయి

పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం జాతీయ ప్రాజెక్టు విషయంపై భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ప్రశ్న అడిగారు. ఈ ప్రశ్నకు జలశక్తి శాఖ సహాయ మంత్రి రాజ్ భూషణ్ చౌదరి లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు.

## అత్యంత శక్తిమంతుల జాబితాలో సీఎం రేవంత్ రెడ్డి

-మొదటిపేజీ తరువాయి

శక్తిమంతులై వంద మంది జాబితాలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా, ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ మొదటి 10 స్థానాల్లో ఉన్నారు.

**విధానపరమైన నిర్ణయాలతో...**

రైతు కుటుంబాలకు రూ. 21 వేల కోట్ల రుణ మాఫీ చేయడం, క్వింటాల్ ధాన్యానికి రూ.500 బోనస్ ఇవ్వడం, మహిళా స్వయం సహాయక సంఘాలకు సోలార్ పవర్ ప్లాంట్లు, పెట్రోల్ బంక్‌లు, ప్రీమియం రిటైల్ స్టోర్ల వంటి వ్యాపార అవకాశాలను కల్పించడం, యువతను నిపుణులుగా తీర్చిదిద్దే యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు, ట్రాఫిక్ పోలీస్ విభాగంలో ట్రాన్స్‌జెండర్‌ల నియామకం వంటి అనేక విధానపరమైన వినూత్న నిర్ణయాలు దేశవ్యాప్తంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రజాదరణ పెరగడానికి కారణమయ్యాయి. నియోజకవర్గాల పునర్విభజనపై చెన్నై సదస్సులో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యక్తం చేసిన దృఢమైన అభిప్రాయాలు కూడా ఆయనకు జాతీయ స్థాయిలో ప్రాధాన్యం దక్కేలా చేశాయి. పారదర్శకమైన పాలన, రాష్ట్ర సమగ్రాభివృద్ధికి కట్టుబడినందునే ది ఇండియన్ ఎక్స్‌ప్రెస్ అత్యంత శక్తిమంతుల జాబితా-2025లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి గుర్తింపు లభించిందని పీసీసీ అధ్యక్షుడు మహేశ్ గౌడ్ అన్నారు. ఈ గుర్తింపుతో దేశ, తెలంగాణ ప్రజల పట్ల ముఖ్యమంత్రి గారి బాధ్యతను మరింత పెంచిందని ఆయన పేర్కొన్నారు. భారతీయ శక్తిమంతులైన జాబితాలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి చోటు లభించడం భారత రాజకీయాల్లో కీలక మార్పునకు సంకేతమని పలువురు రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడ్డారు. ప్రాంతీయ నేతలు ఇప్పుడు జాతీయ విధానాల రూపకల్పనలో మరింత ప్రభావం చూపుతున్నారనడానికి ఇదే నిదర్శమని వారు పేర్కొన్నారు.

## పదేండ్ల కేసీఆర్ పాలనలో సౌ'భాగ్యనగరం'



**హైదరాబాద్:** పదేండ్ల కేసీఆర్ పాలనలో సౌభాగ్యనంగరంగా ఉన్న హైదరాబాద్ 15 నెలల అసమర్థ కాంగ్రెస్ ఏలుబడిలో అభాగ్యనగరంగా మారిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. హైడ్రా, మూసీ ప్రక్షాళన పేరుతో నగరంలో ఇండ్ల కొనుగోళ్లు తగ్గాయని విమర్శించారు. అమ్మకాలు జరగకపోవడంతో రియల్టర్లు ఆందోళనలో ఉన్నారని చెప్పారు. అన్నదాతలే కాదు అమాయక రియల్ వ్యాపారులు కూడా ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి వచ్చిందన్నారు. కూల్చడం కాదు కట్టడం నేర్చుకోవాలని, అబద్ధాలు చెప్పడం కాదు అభివృద్ధి చేయడం నేర్చుకోవాలని కాంగ్రెస్ పాలకులకు చురకలంటించారు. 'పదేళ్ల కేసీఆర్ పాలనలో సౌ'భాగ్యనగరం'.. 15 నెలల అసమర్థ కాంగ్రెస్ పాలనలో అ'భాగ్యనగరం'. హైడ్రా, మూసీ ప్రక్షాళన పేరుతో హైదరాబాద్‌లో తగ్గిన ఇండ్ల కొనుగోళ్లు. పేదల ఇండ్ల పైకి బుల్డోజర్లు, పెద్దల ఆస్తులతో సెటిల్మెంట్లు. రియల్ ధమాల్.. ఇన్ఫ్రా సజీవ సమాధి. మూసీ, హైడ్రా పేరుతో మూటలు కడుతున్న కాంగ్రెస్ గద్దలు. అమ్మకాలు జరగక ఆందోళనలో రియల్టర్లు. అన్నదాతలే కాదు అమాయక రియల్ వ్యాపారులు కూడా ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి. హైదరాబాద్‌లో గత త్రైమాసికంలో 49 శాతం తగ్గిన ఇళ్ల విక్రయాలు. ఆఫీస్ లీజింగ్ కూడా అధఃపాతాళానికి. 2025 జనవరి-మార్చి మధ్య 41 శాతం తగ్గుదల. కాంగ్రెస్ సర్కార్ దూరదృష్టి లేని, అసమర్థ విధానాలే ఈ పతనానికి కారణం. కూల్చడం కాదు కట్టడం నేర్చుకోండి. అబద్ధాలు చెప్పడం కాదు.. అభివృద్ధి చేయడం నేర్చుకోండి.' అంటూ కేటీఆర్ ట్వీట్ చేశారు.

## 90 శాతం వడ్డీ మాఫీ...
## ఆస్తి పన్ను బంపర్ ఆఫర్..

**హైదరాబాద్ :** తెలంగాణలో మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో ఆస్తిపన్ను బకాయిల వడ్డీని 90శాతం మాఫీ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం వన్ టైమ్ సెటిల్మెంట్ స్కీమ్ (ఓటీఎస్)ను అమల్లోకి తెచ్చింది. 2024-25 ఆర్థిక సంవత్సరం వరకు మున్సిపాలిటీలు, నగరపాలక సంస్థలకు చెల్లించాల్సిన బకాయిలన్నీటిని ఒకేసారి చెల్లించిన వారికి 90 శాతం వడ్డీని మాఫీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.ఇప్పటికే ఆస్తి పన్ను బకాయిలను వడ్డీతో సహా చెల్లించిన ఇంటి యజమానులకు వచ్చే ఏడాది ఆస్తిపన్నుల్లో 90 శాతం వడ్డీ మాఫీని వర్తింపజేస్తూ మిగిలిన పన్నులను వసూలు చేయాలని సూచించింది.2024-25 ఆర్థిక సంవత్సరం ముగింపు దశకు చేరడంతో మున్సిపల్ అధికారులు ఆస్తిపన్ను వసూలుకై ప్రత్యేక చర్యలు చేపట్టారు. పన్ను బకాయి దారులకు కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు రెడ్ నోటీసులు జారీ చేసి, ఆస్తిపన్ను వసూలు చేస్తున్నారు.రెడ్ నోటీసులు జారీ చేసినా స్పందించని బకాయిదారుల ఆస్తులు సీజ్ చేసి మున్సిపల్ పరంగా సేవలను నిలిపివేస్తున్నారు. నల్లా కనెక్షన్లు తొలగిస్తున్నారు. ఇప్పటికే కరీంనగర్లో ఓ థియేటర్, పార్క్, పలు షాపులు, ఇళ్లను సీజ్ చేశారు.సెలవు రోజుల్లో సైతం పన్నువసూళ్ళపై స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నారు. బకాయి వసూళ్ళకు హైదరాబాద్ తరహాలో వడ్డీ మాఫీ పథకాన్ని వర్తింపజేయాలని డిమాండ్ చేశారు.దీంతో ప్రభుత్వం వడ్డీ మాఫీ పథకాన్ని గ్రేటర్ హైదరాబాద్ తరహాలో రాష్ట్రంలోని అన్ని మున్సిపాలిటీలకు వర్తింపజేసింది. ఈ పథకాన్ని మార్చి మొదటి వారంలో ప్రకటిస్తే ఇప్పటి వరకు చాలా మేరకు వడ్డీ మాపీ పథకాన్ని సద్వినియోగం చేసుకొని పన్నులు చెల్లించేవారు. నెలాఖరులోగా ఆర్థిక సంవత్సరం ముగియనుండగా ఐదు రోజుల గడువుతోనే ఈ వడ్డీ మాఫీ పథకాన్ని అమల్లోకి తేవడంతో ప్రజల నుంచి ఆశించిన మేరకు స్పందన రాకపోవచ్చనే అభిప్రాయం వ్యక్తమవుతుంది.ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో రెండు నగర పాలక సంస్థలతోపాటు 12 మున్సిపాలిటీలు ఉన్నాయి. జమ్మికుంట, హుజూరాబాద్ రెండు మున్సిపాలిటీల్లో మినహా ఎక్కడా ఆస్తి పన్ను పూర్తి స్థాయిలో వసూలు కాలేదు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంతోపాటు చాలా ఏళ్ళ నుంచి బకాయిపడ్డ వారు ఉన్నారు. కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ లో ఈ ఆర్థిక సంవత్సరం ముగింపు వరకు 52 కోట్ల రూపాయల ఆస్తిపన్నులు వసూలు కావాల్సి ఉంది.కానీ ఇప్పటివరకు కేవలం 65 శాతం సుమారు 34 కోట్ల రూపాయల మేర ఆస్తి పన్నులు వసూలయ్యాయి. మిగిలిన 18 కోట్లలో బకాయిలే ఎక్కువగా ఉండడంతో 90 శాతం వడ్డీ మాఫీ పథకాన్ని అమలులోకి తేవడంతో బల్దియా ఆదాయం ఐదు కోట్ల నుంచి ఎనిమిది కోట్ల మేరకు తగ్గుతుందని అంచనా వేస్తున్నారు.ఇప్పటి వరకు వడ్డీతో కలిపి ఆస్తిపన్నులు చెల్లించిన ఇంటి యజమానులకు వచ్చే ఆర్థిక సంవత్సరంలో వడ్డీలోని 30 శాతం ఆస్తిపన్ను చెల్లించినట్లుగా జమ చేయాల్సి ఉండడంతో మరో కోటి రూపాయల మేరకు ఆదాయం తగ్గవచ్చని భావిస్తున్నారు. బకాయిలపై వడ్డీ మాఫీ పథకంతో ఎక్కువగా లబ్ది పొందేది.నగరపాలక సంస్థ పరిధిలోని ప్రజలేనని, మిగిలిన మున్సిపాలిటీల్లో అంతగా ప్రభావం ఉండదని చెబుతున్నారు.కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ లో ఇంకా 38,654 మంది తమ ఆస్తిపన్నులను చెల్లించాల్సి ఉంది. రాష్ట్ర ప్రభుత్వం 90 శాతం వడ్డీ మాఫీ పథకాన్ని అమలులోకి తెచ్చినందున వెంటనే ఆస్తిపన్ను బకాయిలను ఏకమొత్తంలో చెల్లించి వడ్డీ భారాన్ని తగ్గించుకోవాలని కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ నగర ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రజలు చెల్లించే పన్నులతో ప్రజలకు మెరుగైన సేవలు అందించి అభివృద్ధి పనులు చేసే అవకాశం ఉందని తెలిపారు.

# కమ్మగూడలో ప్లాట్ల యజమానులకు న్యాయం చేయాలని ఎమ్మార్వో సుదర్శన్ రెడ్డి వినతి పత్రం





**తుర్కయంజాల్,మార్చి28(సూర్యరేఖ)** మున్సిపాలిటీ పరిధి కమ్మగూడ 18వ వార్డు,22వ వార్డులోని సర్వే నెంబర్ 240 లోని భూమిని కొందరు వ్యక్తులు తమదంటూ బెదిరిస్తున్నారని స్థానిక ప్రజలు ఎమ్మార్వోకు శుక్రవారం ఫిర్యాదు చేశారు. ఈ మేరకు వినతి పత్రం అందజేశారు. కమ్మగూడ,కల్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయం వద్ద ఇళ్ల,ప్లాట్ల యజమానులు విలేకరుల సమావేశం నిర్వహించారు.అనంతరం ప్లాట్ల యజమానులు మాట్లాడుతూ..సర్వే నెంబర్ 240,241,242 లలో 61 ఎకరాల భూమిలో 30 ఏళ్ల క్రితమే 18 వెంచర్లు ఏర్పాటు చేసి అప్పటి నుంచి అనేక మంది ఆయా వెంచర్లలో ప్లాట్ల అమ్మకాలు,కొనుగోలు జరుగుతున్నాయన్నారు. శివాజీనగర్,అన్నపూర్ణ కాలనీ,కల్యాణ వెంకటేశ్వరస్వామి కాలనీ వంటి కాలనీల్లో ప్రజలు ఇళ్లు నిర్మించుకొని నివాసముంటున్నారని వారన్నారు. ఇటీవల కొందరు వ్యక్తులు సర్వే నెంబర్ 240 లోని 10.09 ఎకరాల భూమి తమదంటూ వస్తున్నారని తెలిపారు.ఇన్నాళ్లు కేసుల్లో ఉన్న భూమి విషయంలో కోర్టు తమకు అనుకూలంగా తీర్పు ఇచ్చినట్లు చెబుతూ భయానికి గురిచేస్తున్నట్లు ఆందోళన వ్యక్తం చేశారు.కొందరు వ్యక్తులు కబ్జాచేసేందుకు ప్రయత్నిస్తున్నారని, ప్రభుత్వం వెంటనే స్పందించి తమకు న్యాయం చేయాలని ఆయా ప్లాట్ల యజమానులు కోరారు.ఎమ్మార్వో సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ..ఆ ప్లాట్ల యజమానులకు సానుకూలంగా స్పందించి ఎవరికి అన్యాయం జరగకుండా ప్లాట్ల యజమానులకు విచారణ జరిపి న్యాయం జరిగేలా చూస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,మాజీ ఫ్లోర్ లీడర్ కౌన్సిలర్ కొశికె ఐలయ్య,ప్లాట్ల యజమానులు పాల్గొన్నారు.

## ఇన్ కమ్ సర్టిఫికెట్ కోసం తహశీల్దార్ కార్యాలయం చుట్టూ ప్రజల నిరీక్షణ




**బెల్లంపల్లి,మార్చి28(సూర్య రేఖ)** తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాసం రుణం పొందుటకై తెలంగాణ వ్యాప్తంగా ఆదాయ ధ్రువీకరణ పత్రం కావాలని ఆ పథకంలో జోడించారు.కానీ రాష్ట్రవ్యాప్తంగా సర్వర్ డౌన్ అవ్వడంతో ఆదాయ ధ్రువీకరణ పత్రం ఇవ్వడంలో ఇబ్బంది పడడం జరుగుతుంది.బెల్లంపల్లి తహశీల్దార్ కార్యాలయంలో కుప్పలు కుప్పలుగా దరఖాస్తులు ఉన్నవి. కనీసం తహశీల్దార్ కార్యాలయంలో త్రాగడానికి మంచినీరు కూడా ఏర్పాటు చేయలేక నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు.ఇదే విషయంపై ఎమ్మార్వోను అడగగా బడ్జెట్ లేదు కనుక మేము మంచినీరు అందించలేకపోతున్నామని తెలుపుతున్నట్లు ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణ సంస్థ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏ.మహేందర్ తెలిపారు. ఇప్పటికైనా సమస్యను పరిష్కరించాలన్నారు.

## ఇఫ్తార్ విందును ఏర్పాటు చేసిన మాజీ కో ఆప్షన్ సభ్యుడు



**మందమర్రి,మార్చి28(సూర్యరేఖ)** మందమర్రి మండలంలోని సారంగపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని తుర్కపల్లి గ్రామంలో మాజీ మండల పరిషత్ కోఆప్షన్ సభ్యులు ఎండి నసీరుద్దీన్ ఆధ్వర్యంలో పవిత్ర రంజాన్ ఉపవాసాలు ఆచరిస్తున్న గ్రామ మైనారిటీ సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. శుక్రవారం గ్రామంలోని ఆయన నివాసంలో ముస్లిం సోదరులకు పండ్లు అందజేసి ఉపవాస దీక్ష విరమింపజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ముస్లిం సోదరులు పవిత్రంగా జరుపుకునే రంజాన్ పండుగను భక్తి శ్రద్ధలతో ఆనందోత్సవాల నడుమ జరుపుకోవాలని ముందస్తుగా రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ ముస్లింలు పెద్దలు పాల్గొన్నారు.

# రంజాన్ ఆత్మీయత, మత సామరస్యానికి ప్రతీక





**ఇఫ్తార్ విందు ఇచ్చి తన మానవత్వని నిరూపించుకున్న నిరుపేద బడుగు,బలహీన వర్గాల నాయకుడు జంగి కె మాజీ సర్పంచ్ యువ నాయకుడు తిరుమల నవీన్ ముదిరాజ్**

**ఆందోల్,మార్చి18(సూర్యరేఖ)** పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలో ఉండే ముస్లిం సోదరుల కోసం మాజీ సర్పంచ్ నవీన్ ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..రంజాన్ ఆత్మీయత,మత సామరస్యానికి ప్రతీక అని అన్నారు.సామూహిక నమాజ్ అనంతరం ఉపవాస దీక్ష చేపట్టిన ముస్లింలకు ఫలహారాలు తినిపించి ఉపవాస దీక్ష విడిపించడం జరిగిందన్నారు.ఇఫ్తార్ విందులలో పాల్గొనడం అలాగే గ్రామ మైనార్టీ పెద్దలకు సోదరులకు ఎల్లవేళలా అందుబాటులో వుంటానని,మైనారిటీలకు ఇఫ్తార్ విందు ఇవ్వడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. రంజాన్ మాస విశిష్టతను కొనియాడారు.అన్ని మతాలు చెప్పేది ఒక్కటేనని, మనషులంతా సోదర భావంతో ఉండాలన్నారు. ఈకార్యక్రమంలో ముస్లిం మైనారిటీ పెద్దలు, ముస్లిం మైనారిటీ సోదరులు,జంగి కె గ్రామ కాంగ్రెస్ నాయకులు పెద్దలు కులామతాలకు అతీతంగా తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ చైతన్య పాఠశాలలో గ్రాడ్యుయేషన్ డే వేడుకలు




**మందమర్రి,మార్చి28(సూర్య రేఖ)** మందమర్రి పట్టణంలోని శ్రీ చైతన్య పాఠశాలలో గ్రాడ్యుయేషన్ వేడుకలను ఘనంగా నిర్వహించారు.శుక్రవారం పాఠశాలలో ఏర్పాటు చేసిన వేడుకల్లో భాగంగా ఐదో తరగతి చదువుతున్న ప్రాథమిక విద్యను పూర్తి చేసి ఆరవ తరగతిలో అడుగుపెడుతున్న విద్యార్థులు ఈ వేడుకలో ఆనందోత్సాహాలతో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ రమేష్ మాట్లాడుతూ. విద్యార్థులకు ఒక మంచి ఉల్లాసాన్ని అందించడానికి గ్రాడ్యుయేషన్ ప్రోగ్రాం నిర్వహించడం జరిగిందన్నారు.గ్రాడ్యుయేషన్ వేడుకలు విద్యార్థుల జీవితంలో మరొక ముందడుగని అన్నారు.కొత్త తరగతిలో మరింత పట్టుదలతో చదవాలని కోరారు.ఇందుకు సహకరించిన తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు. ఇంత చిన్న పిల్లలకి గ్రాడ్యుయేషన్ డే అనేది ఎప్పుడూ చూడలేదని డిగ్రీలు చదివితేనే గ్రాడ్యు యేట్స్ పట్టా ఇచ్చే వాళ్ళని కానీ శ్రీ చైతన్య పాఠశాల మాత్రం విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ డే ని ఏర్పాటు చేసి వాళ్ళని ప్రోత్సహిస్తున్న శ్రీ చైతన్య పాఠశాల యాజమాన్యానికి అభినందనలు తెలియజేశారు. అనంతరం విద్యార్థులకు మెడల్స్, ప్రశంసాపత్రాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జ్ సునీత, ఉపాధ్యాయులు శ్వేత, భవిత, సుజాత, అంజుమ, స్రవంతి,స్వప్న, లయ, విద్యార్థులు పాల్గొన్నారు.

## తహశీల్దార్ కార్యాలయంలో ఇసుక బహిరంగ వేలంపాట కార్యక్రమం



**రామాయంపేట,మార్చి28(సూర్య రేఖ)** రామాయంపేట మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో అక్రమంగా ఇసుకను విక్రయిస్తున్న డంపులను మండల రెవెన్యూ అధికారులు స్వాధీనం చేసుకున్నారు.ఈ నేపథ్యంలో మండల తహసిల్దార్ రజనీకుమారి ఆధ్వర్యంలో శుక్రవారం ఇసుక బహిరంగ వేలం పాట కార్యక్రమం నిర్వహించారు.అక్రమంగా నిల్వ ఉంచి సీజ్ చేసిన 16 ట్రాక్టర్ల ఇసుకను సర్కార్ వారి పాట రూ.30,816 రూపాయలుగా నిర్ధారించారు.అందులో పదిమంది రూ.5 వేల చొప్పున చెల్లించి బహిరంగ వేలంలో పాల్గొన్నారు.అందులో రామాయంపేట పట్టణానికి చెందిన మల్లారెడ్డి అనే వ్యక్తి రూ.1,11,500 రూపాయలకు ఇసుక వేలం పాట పాడి దక్కించుకున్నారు.ఈ కార్యక్రమంలో మండల తహశీల్దార్ రజనీకుమారి,ఆర్ఐ గౌస్ మొయినుద్దీన్,మండల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన జిల్లా వైద్యాధికారి శ్రీరామ్




**రామాయంపేట,మార్చి28(సూర్య రేఖ)** రామాయంపేట మండలం ప్రగతి ధర్మారంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్యాధికారి శ్రీరామ్ శుక్రవారం సందర్శించారు.ఈ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో టీబీ వ్యాధిగ్రస్తులకు మందుల కిట్లను వారికి అందజేశారు.అనంతరం డాక్టర్ తో పాటు ఏఎన్ఎంలతో రివ్యూ మీటింగ్ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారిని డాక్టర్ హరిప్రియ ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గురుకుల పాఠశాల విద్యార్థులకు అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన..




**రామాయంపేట,మార్చి28(సూర్య రేఖ)** రామాయంపేట మండల కేంద్రంలోని అగ్నిమాపక కార్యాలయంలో సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల 7,8,9 తరగతి చదువుతున్న విద్యార్థులకు అగ్ని ప్రమాదాల నివారణపై శుక్రవారం రోజు అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు ఏ విధంగా సమస్యను పరిష్కారం చేయవచ్చని అగ్నిమాపక అధికారులు విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఇన్చార్జి అగ్నిమాపక అధికారి ప్రవీణ్ మాట్లాడుతూ..గ్రామాలలో అత్యవసర పరిస్థితుల్లో ఏదైనా అగ్ని ప్రమాదాలు సంభవించినట్లయితే 101 కాల్ చేసి సమాచారం అందించాలని ఆయన తెలిపారు.అప్పుడు తాము వెంటనే స్పందించి ఫైర్ సిబ్బంది వచ్చి మంటలు ఆర్పి వేసి చర్యలు చేపడతామని వివరిస్తూ ఆయన విద్యార్థులకు సూచించారు.ఈ కార్యక్రమంలో రామాయంపేట అగ్నిమాపక ఇంచార్జి ప్రవీణ్,అగ్నిమాపక సిబ్బంది లింగం బాలరాజు బాబు,నరేందర్ గురుకుల పాఠశాల ఉపాధ్యాయులు బాబు,లక్ష్మి,స్వప్న విద్యార్థులు పాల్గొన్నారు.

## వెలగని వీధి దీపాలు...



**శివంపేట,మార్చి28(సూర్య రేఖ)** శివంపేట మండల కేంద్రంలో 8,9 వ వార్డులలో వీధిలైట్లు రావడం లేదు.ఈ వార్డు సంబంధించిన రోడ్డు మార్గం ప్రధాన రోడ్డుకు అనుసంధానంగా ఉండడం వల్ల ఈ దారి వెంట అనునిత్యం ప్రజలు సంచరిస్తూ ఉంటారు.వీధి దీపాలు లేక రాత్రి సమయాల్లో చాలా ఇబ్బంది ఎదుర్కొంటున్నారు. పలుమార్లు గ్రామపంచాయతీ అధికారులకు చెప్పిన ఎలాంటి స్పందన లేదు..ప్రజల ఇబ్బంది దృష్ట్యా ఈ సమస్యను తొందరగా పరిష్కరించాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

# నూతన అధ్యక్షులను సన్మానించిన బిజెపి పట్టణ అధ్యక్షులు దార కళ్యాణి





**బెల్లంపల్లి,మార్చి 28 (సూర్యరేఖ)** భారతీయ జనతా పార్టీ బెల్లంపల్లి పట్టణ అధ్యక్షులు దార కళ్యాణి ఆధ్వర్యంలో న్యాయవాదుల సంఘం అధ్యక్షులుగా గెలుపొందిన అంకం శివ,వైస్ ప్రెసిడెంట్ గజం అనిల్ కుమార్,సంయుక్త కార్యదర్శి సిరిపల్లి సునీల్ కుమార్ కార్యనిర్వాహక సభ్యులు అడ్డూరి ప్రతాప్ లనుసన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ...న్యాయవ్యవస్థలో ఎన్నో కేసులు వచ్చినప్పటికీ ఏ ఒక్క అపరాధికి శిక్ష పడకుండా కాపాడు తున్నటువంటి న్యాయవా దులకు కృతజ్ఞతలు తెలియజేశారు. సమాజంలో న్యాయవాదులకు ఉన్నటువంటి ప్రత్యేక బాధితులను గుర్తు చేస్తూ వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. న్యాయ వాదులు సమాజంలో ఒక కీలక పాత్ర పోషిస్తారు. న్యాయం, సమానత్వం, చట్టబద్ధమైన పాలనను నిర్ధారించడంలో సహాయ పడతారు. న్యాయవాదుల ప్రాముఖ్యతను మరింతగా వివరిస్తూ న్యాయం సమానత్వం న్యాయవాదులు ప్రతి ఒక్కరికీ చట్టం ముందు సమానంగా ఉండాలని న్యాయం అందరికీ అందుబాటులో ఉండాలని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు జిదుల రాములు,బెల్లంపల్లి నియోజక వర్గస్థాయి బిజెపి లీగల్ సెల్ కన్వీనర్ గోలి శ్రీనివాస్,ఎస్సీ మోర్చ కార్యదర్శి కళ్ళేపల్లి నవీన్,ఎస్సీ మోర్చా కార్యవర్గ సభ్యులు ఎరుకల నర్సింగ్,పట్టణ కార్యదర్శి సల్లం సుమలత, భూత్ అధ్యక్షుడు ఎర్రోజు శ్రీనివాస్, గౌడ్ షేక్ బాబా,కోదాటి కళావ తి,చింతకింది లావణ్య, తోటపల్లి ఓం సాయి,గాదే సూర్యతేజ,కుని రాజుల అరవింద్, కార్యకర్తలు ,నాయకులు పాల్గొన్నారు.


# రూ.10 కోట్ల వ్యయంతో చిలుకానగర్ హరిహర క్షేత్రం





**శ్రీ చిలుకేశ్వర ఆంజనేయ స్వామి దేవాలయ పునర్నిర్మాణం..**
**కోటి రూపాయల వ్యయంతో మొదటి అంతస్తు స్లాబ్ నిర్మాణం పూర్తి..**
**దాతలు,చిలుకానగర్ ప్రజలు సహకరించాలని ఆలయ కమిటీ ప్రతినిధుల విజ్ఞప్తి**

**ఉప్పల్,మార్చి 28(సూర్యరేఖ)** హరిహర క్షేత్రం శ్రీ చిలుకశ్వేర అంజనేయు స్వామి దేవాలయం గాయత్రి మాత,ఉప ఆలయముల పున్నరు నిర్మాణం పనుల్లో భాగంగా స్లాబ్ వేయడం జరిగిందని ఆలయ కమిటీ ప్రతినిధులు మీడియాకు శుక్రవారం వివరించారు.అత్యంత పురాతనమైన దేవాలయం చిల్కానగర్ లోని ప్రధాన ఆలయం శివాలయం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నిర్మాణం పనులు ఆలయకమిటీ ఆధ్వర్యంలో వేగంగా జరుగుతున్నాయి.ప్రస్తుతం మొదటి అంతస్తు స్లాబ్ పూర్తి అయ్యింది.ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి స్లాబ్ కు అవసరమ్మైన ఆర్ఎంసి కాంక్రీట్ అందించారు.చిల్కానగర్ కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ స్లాబ్ కు అవసరమ్మైన స్టీల్ ఇచ్చారు.ఆలయ నిర్మాణం కోసం ఎంతోమంది దాతలు ముందుకు వచ్చి విరాళాలు ఇచ్చారు.వారి అందరికీ ఆలయకమిటీ తరుపున,చిల్కానగర్ గ్రామ ప్రజల తరపున హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఇప్పటివరకు ఒక కోటి రూపాయల వ్యయంతో మొదటి అంతస్తు స్లాబ్ పనులు పూర్తి అయ్యాయి. ముఖ్యమైన ఘట్టం రాతి కట్టడంతో ఆలయముల నిర్మాణం జరుగనున్నది.అందుకు దాదాపు రూ.10 కోట్లు ఖర్చు అంచనా వేశారు. ఈ ఆలయ నిర్మాణం కోసం దాతలు ముందుకు రావాలని విజ్ఞప్తి చేశారు.రాబోయే రోజుల్లో చిల్కానగర్ లోని ప్రతి గడపకు ఆలయకమిటీ సభ్యులు వస్తారని, అందరూ పెద్ద మనసుతో విరాళం అందించి గుడి పున్నరునిర్మాణంలో భాగస్వాములు కావాలని సూచించారు. ఆలయకమిటీకి సహకరించిన వారందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఈకార్యక్ర మంలో ఆలయకమిటీ అధ్యక్షులు దాసరి కృష్ణ,ప్రధాన కార్యదర్శి గోనె శ్రీకాంత్,ఆలయ కమిటీ సీనియర్ సభ్యులు,గ్రామ పెద్దలు శుంభు ప్రసాద్, బూరుగుల రమేష్ గౌడ్,గోనె అంజయ్య,అమృత్ రావు,ఆడెపు అంజయ్య,జెల్లి మెహన్,దేవసాని బాలచందర్, సిద్ధిరాజు, పి.గౌర య్య,అంబటి జగదీష్, మొట్టే రమేష్,ఆర్. బలరాం,పాల్వంచ విఠల్,దాసరి శ్రీనివాస్, ముక్కల రామకృష్ణ, గోపాల్ రెడ్డి,కొంపల్లి రవీందర్, ఎస్.చంద్రయ్య, కొంపల్లి బాలరాజు, బి.కృష్ణ, కావాలి నర్సింహ్మా, వీరారెడ్డి, ఎన్.రాం చందర్, స్వామి యాదవ్,ఈ. రవీందర్ రెడ్డి, పున్నం రాజు, మధుసూదన్ రెడ్డి,పిట్టల నరేష్, అంజిగౌడ్,పల్లె నర్సింగ్ రావు, పారుపాటి రాం రెడ్డి, విద్యసాగర్, పిట్లల శ్రీరాములు, పైడిపాల సాయిలు,దండు అంజయ్య, వాసు, ఉమేష్ సింగ్,ఎస్. ప్రసాద్, శ్రీనివాస్ రెడ్డి,అశోక్ చారి, కొంపల్లి రాజు,మల్లేష్, బొల్లం లక్ష్మణ్, గుర్రాల మల్లేష్, కృష్ణ ముదిరాజ్, మడిపడిగే శ్రీనివాస్, పెరుమాళ్ శివ,సునీల్ నాయక్, యం.శ్రీనివాస్ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# బీసీల పోరు గర్జన వాల్ పోస్టర్ విడుదల

**బీసీ సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు మెట్టు గంగారామ్**

**రామాయంపేట,మార్చి 28 (సూర్యరేఖ)** రామాయంపేట పట్టణంలోని బీసీల పోరు గర్జన వాల్ పోస్టర్ ను బీసీ సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు మెట్టు గంగారం విడుదల చేశారు.ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు మెట్టు గంగారం మాట్లాడుతూ. దేశవ్యాప్తంగా కులగణన చేపట్టాలని తెలంగాణ రాష్ట్రంలో బీసీ రిజర్వేషన్లు 42కు పెంచుతూ అసెంబ్లీలో ఏకగ్రీవంగా ఆమోదం చేసిన చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం తక్షణమే పార్లమెంటు సమావేశలలో ప్రవేశపెట్టి రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా బీసీల పోరు గర్జన ఏప్రిల్ 2న హాలో బిసి చలో 'ఢిల్లీ' ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద ధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని రామాయంపేట పట్టణంలో బీసీల పోరు గర్జన పోస్టర్ విడుదల చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు మెట్టు గంగారం,పోచమ్మల గణేష్, సుంకోజు దామోదర్,మామిడి సిద్ధరాములు, ఉమామహేశ్వర్, భూమా కిషన్,పచ్చంటి రాము, అల్లాడి వెంకట్,రెడ్డమైన నరేష్,పిట్ల శ్రీశైలం, తదితరులు పాల్గొన్నారు.




## వీధి కుక్కల నుంచి కాపాడాలని వినతి..



**బెల్లంపల్లి,మార్చి 28 (సూర్యరేఖ)** బెల్లంపల్లి పట్టణంలో వీధికుక్కలు దాడిల నుంచి కాపాడాలని బీఆర్ఎస్ యూత్ టౌన్ ప్రెసిడెంట్ సబ్బని అరుణ్ ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...పట్టణంలో పలువార్డుల్లో గుంపులుగా వీధి కుక్కలు సంచరించడంతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు.బయటకు వెళ్లాలంటే చిన్నారులు,మహిళలు,వృద్ధులు జంకే పరిస్థితి నెలకొంది.అధికారులు స్పందించి వీధి కుక్కల సమస్యను పరిష్కరించాలని కోరారు.అదేవిధంగా ఏ వార్డుకు వెళ్లిన కుక్కల సమస్యలే అధికంగా వినిపిస్తున్నాయని ప్రతి వార్డులో ఇదే సమస్య ఉందని వెంటనే మున్సిపల్ కమిషనర్ చొరవ తీసుకొని,కుక్కల భారీ నుండి పిల్లలను పెద్దలను కాపాడాలని ఈ సందర్భంగా వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ మూల సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్తాం..

**కైలాస్ శ్రీనివాసరావు**




**కామారెడ్డి,మార్చి 28(సూర్యరేఖ)** కాంగ్రెస్ పార్టీ మూల సిద్ధాంతాలను విధానాలను ప్రజల్లోకి లోతుగా తీసుకెళ్లేందుకు సమగ్ర ప్రణాళిక తయారు చేశామని కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కైలా శ్రీనివాసరావు తెలిపారు. టిపిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో తెలంగాణ డిసిసి అధ్యక్షులు డిసిసి వ్యవస్థ మరింత పటిష్టత కోసం ఢిల్లీలో ఏఐసీసీ కార్యాలయం ఇందిరాభవన్లో 16 రాష్ట్రాల డీసీసీల అధ్యక్షులు సమావేశం జరిగింది.ఈ కార్యక్రమంలో కామారెడ్డి జిల్లా డిసిసి అధ్యక్షులు కైలాస శ్రీనివాసరావు పాల్గొన్నారు.ఏప్రిల్ 8,9 తేదీలలో కేంద్రంగా జరగనున్న ఏఐసీసీ సమావేశం గురించి చర్చించడం జరిగిందని తెలిపారు.డిసిసి పని విధానంపై సమగ్ర చర్చ జరిగినట్లు ఆయన తెలిపారు.ఏఐసీసీ అగ్ర నేతలు రాహుల్ గాంధీ మల్లికార్జున్ కార్గే కేసి వేణుగోపాల్,లు డిసిసిలకు దిశా నిర్దేశం చేశారని డిసిసిలో కేంద్రంగా పార్టీ నిర్మాణం ఇకపై టికెట్ల కేటాయింపులు డీసీసీలదే కీలక నిర్ణయమని ఆయన తెలిపారు.

## ఇఫ్తార్ విందులో పాల్గొన్న గ్రేటర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు నెమలి అనిల్ కుమార్





**ఉప్పల్,మార్చి 28 (సూర్యరేఖ)** ఉప్పల్ నియోజకవర్గం మల్లాపూర్ డివిజన్ గ్రీన్ హిల్స్ కాలనీ ఫేస్-2 లోని మస్జీద్-ఈ-మొహమ్మదీయలో పవిత్ర రంజాన్ ఉపవాస దీక్ష కార్యక్రమాల్లో భాగంగా ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందుకి గ్రేటర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు నెమలి అనిల్ కుమార్ ముఖ్య అతిధిగా విచ్చేసి ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ఇఫ్తార్ విందులు మతసామరాస్యానికి ప్రత్యేకంగా నిలుస్తాయని పేర్కొన్నారు. రంజాన్ పర్వదినాన్ని శాంతియుత వాతావరణంలో ఘనంగా జరుపుకోవాలని ముస్లిం సోదరులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మత పెద్దలు, సొసైటీ సభ్యులు,ఉప్పల్ కాంగ్రెస్ మైనారిటీ చైర్మన్ ఎంఏ. ముజీబ్, మల్లాపూర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు దంతూరి రాజుగౌడ్, ఎం.శ్రీని వాస్ రెడ్డి,మల్లాపూర్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి టి.శ్రీకాంత్ రెడ్డి,ఉపాధ్య క్షులు జోష్ విక్టర్,జాయింట్ సెక్రటరీ వి.శ్రీనివాస్, అజీమ్, రఘు,సాయి, భరత్,తదితరులు పాల్గొన్నారు.

# నీటి నిల్వలను కాపాడి భవిష్యత్తు తరాలకు అందించాలి






**సేవ్ వాటర్..సేవ్ లైఫ్ అందరి నినాదం కావాలి..**
**ఉప్పల్ కార్పొరేటర్ మందముల రజిత పరమేశ్వర్ రెడ్డి**
**ఉప్పల్ లో ఘనంగా వరల్డ్ వాటర్ డే కార్యక్రమం..**

**ఉప్పల్,మార్చి28 (సూర్యరేఖ)** నీటి నిలువలను కాపాడుతేనే భవిష్యత్ తరాలకు నీటిని అందించిన వారిగా మిగులుతామని ఉప్పల్ కార్పొరేటర్ మందుమూల రజిత పరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు.నీరు అనేది భవిష్యత్తులో అత్యంత విలువైనదిగా మారే ప్రమాదం ఉందని తెలిపారు. నీటిని ఎంత పొదుపుగా మనం వాడుకుంటే.. భవిష్యత్ తరాలకు అంత నీటిని అందించిన వారిగా చరిత్రలో మిగిలిపోతామన్నారు.వరల్డ్ వాటర్ డే ను పురస్కరించుకొని ఉప్పల్ డివిజన్ కార్పొరేటర్ కార్పొరేటర్ మందుముల రజితపరమేశ్వర్ రెడ్డి, వాటర్ వర్క్స్ అధికారులు ఉప్పల్ లోని కచ్చేరి ప్రభుత్వ పాఠశాలలో పలు కార్యక్రమాలను నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రజితపరమేశ్వర్ రెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ. సేవ్ వాటర్.. సేవ్ లైఫ్ అనేది అందరి నినాదం కావాలన్నారు.భూమి పైన గాలి ఎంత ముఖ్యమో..నీరు కూడా అంతే ముఖ్యమన్నారు. ప్రతి ఒక్కరూ నీటి నిల్వలు కాపాడుకునే విషయంలో ప్రతి ఇంటి దగ్గర ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవాలని కోరారు.ఈ సందర్భంగా ఇంకుడు గుంతను ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో వాటర్ వర్క్స్ అధికారి డీజీఎం రజనీకాంత్ రెడ్డి,మేనేజర్ సత్యనారాయణ,ఉప్పల్ డివిజన్ అధ్యక్షుడు బాకారం లక్ష్మణ్,సల్ల ప్రభాకర్ రెడ్డి, పాలడుగు లక్ష్మణ్,సోమ్ బాలమణి,నాగారం వెంకటేష్, మాసెట్టి రాఘవేంద్ర,పూజారి హనుమంతు, మధుచారి, ముదిగొండ రవి,మంద సుమన్ రెడ్డి,ప్రశాంత్ రెడ్డి, మహేందర్ రెడ్డి,చంద్రశేఖర్ రెడ్డి,హరి యాదవ్, శ్రీకాంత్ ముదిరాజ్,గిరి ముదిరాజతదితరులు తదితరులు పాల్గొన్నారు.

# ఒకే రోజు 9 ఇళ్లల్లో చోరీ



**కామారెడ్డి,మార్చి28(సూర్యరేఖ)** కామారెడ్డి జిల్లా బిక్కనూరు మండలం బస్వాపూర్ గ్రామంలో ఒకరోజు 9 ఇళ్లలో దొంగతనానికి పాల్పడ్డారు. దొంగలు తెలివిగా ఇళ్ళ ముందు ఉన్న సీసీ కెమెరాలు కట్ చేసి తాళాలు పగలగొట్టి ఒకేరోజు 9 ఇళ్లలో దొంగతనానికి పాల్పడ్డారు.వివరాల్లోకి వెళితే గుర్తుతెలియని దుండగులు ముందుగా రెక్కీ నిర్వహించి ఆ తర్వాత అర్ధరాత్రి వచ్చి ఒక ఇల్లు తర్వాత మరో ఇల్లు అన్నట్టుగా తాళాలు పగలగొట్టి ఇళ్లలోకి చొరబడి తాళాలతో బీరువాలను ఓపెన్ చేసి విలువైన బంగారు వస్తువులను నగదును దొంగిలించుకుపోయారు గ్రామానికి చెందిన దాకి రమేష్ ఇంట్లో చొరబడి మూడు తులాల బంగారు ఆభరణాలు రూ.40 వేలు నగదు,ఇతర వెండి వస్తువులు,అదే ఇంటిని ఆనుకొని ఉన్న దాకి నాగమణి ఇంట్లో చొరబడి మూడు తులాల విలువ చేసే బంగారు ఆభరణాలు పక్కనే ఉన్న మామిడి సత్యవా ఇంట్లో చొరబడి అర తులం బంగారు వస్తువులు ఐదువేల రూపాయల నగదును దొంగలించుకు పోయారు.బాజా సుజాత ఇంట్లో రూ.9500 నగదు,స్టీల్ సామాను వంక సువర్ణ ఇంట్లో చొర బడి అర తులాల వెండి కడియాలు పావుతులం బంగారు ఆభరణాలు,అర తులం అపరించక పోయారు.మన్నే ధర్మారాజు ఇంట్లో తులం బంగారం వస్తువులు రూ.50 వేలు నాగుతును ఎత్తుకెళ్లారు చింత చంద్రయ్య రిటైర్ ఏఎస్ఐ ఇంట్లో చొరబడి తులం బంగారం ఆభరణాలు పదివేల రూపాయల క్యాష్ దేవుని హుండీలో ఉన్న ఐదువేల నగదు ఎత్తుకెళ్లారు.చింత వినయ్ ఇంట్లో చొరబడి రూ.5500 నగదు స్వామి ఇంట్లో చొరబడి డబ్బాలు దాచి ఉంచిన రూ.15 వేలను నగదును ఎత్తుకు వెళ్లారు.అలాగే ఇంటి ముందు పార్కు చేసి ఉంచిన లింగరాజు నవీన్ కు చెందిన స్పెండర్ ప్లస్ బైక్ను దొంగలు అపారించుకుపోయారు.బీరువాలను వెంట తెచ్చుకున్న ఇనుప రాడ్లతో కొన్ని ఓపెన్ చేయగా మరికొన్ని తాళాలు తీసి బట్టలను వస్తువులను చిందరవతరంగా పడవేశారు.తాళాలను మురికి కాలువల వేసి హల్చల్ చేశారు.సుమారు రూ.15 లక్షల విలువైన సొత్తును దుండగులు అపారించుకుపోయారు.బస్వాపూర్ గ్రామంలో దొంగలు రెచ్చిపోయారన్న వార్త తెలుసుకున్న భిక్కనూర్ ఎస్సై ఆంజనేయులు ఆధ్వర్యంలో పోలీసులు గ్రామానికి చేరుకున్నారు.జిల్లా కేంద్రం నుంచి క్లూస్ టీంను రప్పించి వేలి ముద్రలను సేకరించారు.ఆ తర్వాత బాధితుల నుంచి వివరాలు అడిగి పోలీసులు తెలుసుకున్నారు.

# విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలి

## ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

**ఉప్పల్,మార్చి 28 (సూర్యరేఖ)** విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలని విద్యార్థులు కష్టపడి చదివి సమాజానికి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు.శుక్రవారం మీర్ పేట హౌసింగ్ బోర్డు డివిజన్ పరిధిలోని అన్నపూర్ణ కాలనీలో గల శ్రీ నికేతన్ ప్లే స్కూల్ లో జరిగిన గ్రాడ్యుయేట్ డే సందర్బంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. విద్యార్థులకు అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తామని ఆయన తెలిపారు.ఎంబీబీఎస్ సాధించిన వారికి తానే స్వయంగా ఫీజు మొత్తం




చెల్లిస్తామని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో మీర్ పేట హౌసింగ్ బోర్డు డివిజన్ కార్పొరేటర్ ప్రభుదాస్,మల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్



దేవేందర్ రెడ్డి,పాఠశాల ప్రిన్సిపాల్ నరహింహా, బీఆర్ఎస్ పార్టీ నాయకులు నెమలి రవి,ఉస్మాన్, కాలనీ ప్రెసిడెంట్ నర్సింహా, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## సీఎం చిత్రపటానికి పాలాభిషేకం..



**కామారెడ్డి,మార్చి 28(సూర్యరేఖ)** రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి లంబాడి హక్కుల పోరాట సమితి అధ్యక్షుడు రాణా ప్రతాప్ రాథోడ్ పాలాభిషేకం చేశారు.తెలంగాణ రాష్ట్రంలో లంబాడా భాషను రాజ్యాంగంలోని ఎనిమిదవ షెడ్యూల్లో చేర్చేందుకు అసెంబ్లీలో ఏకగ్రీవ తీర్మానం చేయడంపై ఆయన అర్షణ వ్యక్తం చేశారు. అనంతరం కామారెడ్డిలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. జిల్లా ఆదివాసి కాంగ్రెస్ పార్టీ లంబాడి హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మాచారెడ్డి మండల అధ్యక్షులు నవ్ సిలాల్ నాయక్,లంబాడ హక్కుల పోరాట సమితి కామారెడ్డి జిల్లా అధ్యక్షులు గణేష్ నాయక్ తోపాటు లంబాడ సోదరులు పాల్గొన్నారు.

## ధర్మారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో టిబి పోషణ్ కిట్ల పంపిణీ...

**జిల్లా వైద్యాధికారి శ్రీరామ్..**




**నిజాంపేట,మార్చి28(సూర్యరేఖ)** ఉమ్మడి మండలానికి సంబంధించిన ప్రగతి ధర్మారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శుక్రవారం జిల్లా వైద్యాధికారి శ్రీరామ్ సందర్శించారు.అలాగే టిబి పోషణ్ కిట్టులను పంపిణీ చేసి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బందితో మీటింగ్ ఏర్పాటుచేసి ప్రజలకు మంచి వైద్యం అందించాలని అందరితో మర్యాదపూర్వకంగా మెదలాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ హరిప్రియ, హెల్త్ సూపర్వైజర్ శ్యామల,హాస్పటల్ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్ యువ వికాస్ పథకాన్ని యువత సద్వినియం చేసుకోవాలి...

**కాంగ్రెస్ మండల యూత్ అధ్యక్షులు లౌద్య రామచందర్ నాయక్..**



**నిజాంపేట,మార్చి28 (సూర్యరేఖ)** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం యువత కోసం రూ.6 వేల కోట్లతో రాజీవ్ యువ వికాసం పథకం ప్రారంభించిందని ఈ పథకాన్ని యువత సద్వినియం చేసుకోవాలని నిజాంపేట మండల కాంగ్రెస్ యూత్ అధ్యక్షులు లౌద్య రామచందర్ నాయక్ అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. రాష్ట్రంలో అర్హులైన యువకులు ప్రభుత్వం రూ.4 లక్షల వరకు ఆర్థిక సాయం అందించనుంది. ఎస్సీ,ఎస్టీ, బీసీ,మైనార్టీ వర్గాలకు చెందిన యువత ఈ పథకం కోసం దరఖాస్తు చేసుకోవచ్చని మార్చి 17వ తేదీ నుంచి ఏప్రిల్ 5 వరకు ఆన్లైన్ దరఖాస్తులకు ఆహ్వానించినట్లు పేర్కొన్నారు.ఈ పథకం ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా ఐదు లక్షల మంది నిరుద్యోగులకు లబ్ధి చేకూరుతుందన్నారు.చిరు వ్యాపారులు చేసుకునే వారికి ప్రభుత్వం ప్రత్యేకంగా రూ.50 వేల రుణాన్ని అందిస్తుందని వీరు ఒక్క రూపాయి కూడా తిరిగి కట్టాల్సిన పని లేదన్నారు.అలాంటి వ్యాపారులకు నూరు శాతం రాయితీతో రుణాలనుమంజూరు చేయనుంది.అలాగే లక్షలోపుయూనిట్లకు గతంలో 80% రాయితీ ఉండగా ఇప్పుడు దానిని 90 శాతానికి పెంచినట్లు వెల్లడించారు.లక్ష లోపు యూనిట్ కోసం లబ్ధిదారుడు కేవలం రూ.10వేలు చెల్లిస్తే సరిపోతుంది.రూ. 1-2 లక్షల లోపు ఖరీదు చేస్తే యూనిట్లకు రాయితీ 8 శాతానికి పెంచుతారు.రూ 2-4 లక్షల యూనిట్లకు 70 శాతంగా నిర్ణయించారు.స్వయం ఉపాధి పథకాల కోసం ఎదురు చూస్తున్న వారికి ఇది నిజంగా శుభవార్త అని చెప్పొచ్చు.ప్రభుత్వం సబ్సిడీ వాటాను పెంచడంతోచాలామందికి ఆర్థికంగా సహాయం అందుతుంది.ఈ పథకం ద్వారా నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు మెరుగు పడునట్లు తెలిపారు.కావున ప్రతి ఒక్కరు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# తహసిల్దార్ కార్యాలయం వద్ద చలివేంద్రం ఏర్పాటు






## హెల్మెట్ ధరించి కార్యాలయానికి రావాలి ఇన్చార్జి తహసిల్దార్ రమ్యశ్రీ

**నిజాంపేట,మార్చి28(సూర్యరేఖ)** మండల కేంద్రంలో స్థానిక తాహసిల్దార్ కార్యాలయం వద్ద శుక్రవారం ఇంచార్జ్ తాహసిల్దార్ రమ్యశ్రీ దాత ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఆమె చేతుల మీదుగా ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ... గ్రామానికి చెందిన పాక మైసయ్య జ్ఞాపకార్ధంగా ఆయన కుమారుడు పాక నాగరాజు,చలివేంద్రం ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందన్నారు. కార్యాలయంకు వచ్చిన వారికి ఎండాకాలం దాహాన్ని తీర్చుకు నేందుకు చలివేంద్రం ఎంతో ఉపయోగపడు తుందన్నారు.అలాగే జిల్లా కలెక్టర్, ఆర్డీవో, ఆదేశాల మేరకు తాహసిల్దార్ కార్యాలయానికి వచ్చే ద్విచక్ర వాహనాదారులు తప్పకుండా హెల్మెట్ ధరించాలనే ఉద్దేశంతో కార్యాలయం వద్ద నో హెల్మెట్ నో ఎంట్రీ ఫ్లెక్సీ బోర్డును ఏర్పాటు చేశామన్నారు. తాహసిల్దార్ కార్యాలయానికి వచ్చే ద్విచక్ర వాహనదారులు తప్పకుండా హెల్మెట్ ధరించి ఆఫీసుకు రావాలని మండల ప్రజలకు సూచించారు.ఈ కార్యక్రమం లో తహసిల్దార్ సీనియర్ అసిస్టెంట్ రమేష్, ఆర్ఐ ప్రీతీ,జూనియర్ అసిస్టెంట్ రమేష్, సర్వేయర్ ప్రశాంత్,నాగమణి, రమణమ్మ కంప్యూటర్ ఆపరేటర్ వెల్దుర్తి శ్రీకాంత్ గౌడ్ స్టాఫ్ సత్యనారాయణ,బత్తుల శ్రీనివాస్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# ఇఫ్తార్ విందులో పాల్గొన్న చిలుకానగర్ కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్





**చిలుకానగర్,మార్చి 28 (సూర్యరేఖ)** చిల్కానగర్ డివిజన్ లోని మజీద్ ఈ నూర్ ఈ మదీనా అధ్యక్షులు అనిఫ్ బాయ్ వారి కమిటీ సభ్యులు గురువారం రాత్రి ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు, ప్రత్యేక ప్రార్ధనలో చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్,జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మాజీ మెంబర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్,బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు హాజరయ్యారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ...పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలో ఉండే ముస్లిం సోదరుల కోసం ఏర్పాటు చేసే ఇఫ్తార్ విందు ఆత్మీయత,మత సామరస్యానికి ప్రతీక అని అన్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్,ఏదుల్లా కొండల్ రెడ్డి,కోకొండ జగన్,ఫోటో బాలు,ఎండి అల్తాఫ్,ఎండి తయర్ బాయ్,ఎండి షఫీ,ఎండి మహమ్మద్, మైనార్టీ సోదరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# తహసిల్దార్ ఎదుట బైండోవర్

## నాటుసారా విక్రయిస్తూ పోలీసులకు పట్టుబడ్డ వ్యక్తి



**మందమర్రి,మార్చి28(సూర్య రేఖ)** మందమర్రి పట్టణంలోని దొరల బంగ్లా ఏరియాలో అక్రమంగా నిషేధిత నాటుసారా విక్రయిస్తున్న వ్యక్తిని అదుపులోకి తీసుకొని శుక్రవారం మండల తహశీల్దార్ సతీష్ కుమార్ ఎదుట పోలీసులు బైండోవర్ చేశారు.దొరల బంగ్లా ఏరియాకి చెందిన మానుపాటి సంపత్ అనే వ్యక్తి గుడుంబా విక్రయిస్తున్నాడనే నమ్మదగిన సమాచారం మేరకు ఎఎస్సై మజీద్,తన సిబ్బందితో కలిసి దాడి చేసి 2 లీటర్ల గుడుంబా స్వాధీనం చేసుకుని,కేసు నమోదు చేసినట్లు ఎస్సై శ్రీనివాస్ తెలిపారు.మళ్లీ ఎలాంటి నేరం చేయకుండా సత్రువర్తనతో మెలగాలని తహశీల్దార్ ముందు బైండ్ ఓవర్ చేయడం జరిగిందని తెలిపారు.బైండోవర్ అతిక్రమించి వ్యాపారాన్ని కొనసాగిస్తూ మరోసారి నాటు సార అమ్మూతు పట్టుబడితే అతనికి 6 నెలల నుండి సంవత్సరం వరకు జైలు శిక్ష,రూ.లక్ష నుండి రూ.రెండు లక్షల రూపాయల వరకు జరిమానా ఉంటుందని గుడుంబా విక్రయదారుడిని అధికారులు హెచ్చరించారు.

## వైన్స్ ను తనిఖీ చేసిన ఎక్సైజ్ అధికారులు..



**నిజాంపేట,మార్చి28(సూర్యరేఖ)**మండల కేంద్రంలోని శ్రీ రేణుక ఎల్లమ్మ, నిజాంపేట ఎల్లమ్మ వైన్స్,లను రామాయంపేట ఎక్సైజ్ సిఐ నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం వైన్స్ తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే మద్యం విక్రయించాల న్నారు.అలాగే నౌకరినామ రిజిస్టర్ ను పరిశీలించారు.వైన్స్ లో స్టాకు నిల్వ ఉండేలా చూసుకోవాలని వైన్స్ నిర్వాహకులకు సూచించారు.ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ ఎస్ఐలు విజయ్ సిద్ధార్థ,హరీష్,హెడ్ కానిస్టేబుల్ యాదగిరి,వేణు,కనకరాజు పాల్గొన్నారు.

## కులాంతర వివాహం చేసుకున్న జంటలకు ఫిక్స్డ్ డిపాజిట్ బాండ్ ల పంపిణీ..

ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**నాచారం,మార్చి28 (సూర్యరేఖ)** నాచారం డివిజన్ ఎర్ర గుంటకి చెందిన విజయ్ కుమార్,లక్ష్మీ వెంకటేష్ శ్రీదేవి కులాంతర వివాహం చేసుకున్నారు.ఇద్దరు జంటలకు షెడ్యూల్డ్ కులాల నుండి మంజూరైన రూ. 2.50 లక్షలు చెక్కులను ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి,డాక్టర్ ఏఎస్,ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ గ్రేటర్ నాయకులు సాయి జెన్ శేఖర్,ఏఎస్ డబ్ల్యూ ఓఎస్సీ డిపార్ట్మెంట్ పాండు,తదితరులు పాల్గొన్నారు.

## మల్లాపూర్ లో ఇఫ్తార్ విందు పాల్గొన్న కాంగ్రెస్ నేతలు..




**ఉప్పల్,మార్చి 28 (సూర్యరేఖ)** మల్లాపూర్ గ్రీన్ హిల్స్ కాలనీలోని మస్జీద్ ఈ మొహమ్మయడియా వద్ద కాంగ్రెస్ ప్రభుత్వం విడుదల చేసిన నిధులతో ఇఫ్తార్ పార్టీ నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కప్పర సాయి కిరణ్ గౌడ్,ఉప్పల్ నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకారపు అరుణ్ పటేల్,మల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దంతూరి రాజు, కోయగూర బాలరాజ్,జానీ భాయ్,ఫాస్సిద్దీన్, ముజీబ్,శ్రీనివాస్, ఎస్.వి. కిట్టు,శ్రీనివాస్ రెడ్డి, జోష్,ఉపేందర్ రెడ్డి,యూత్ కాంగ్రెస్ జయంత్,మల్లు భాయ్,సతీష్,ఫిరోజ్ నాయకులు పాల్గొన్నారు.

## జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎమ్మెల్యే చిలుముల మదన్ రెడ్డి



**శివంపేట,మార్చి 28(సూర్యరేఖ)** నర్సాపూర్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే చిలుముల మదన్ రెడ్డి నివాసంలో నర్సాపూర్ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డికి జన్మదిన సందర్భంగా వారికి శాలువాతో సన్మానించి,జన్మదిన శుభాకాంక్షలు చెప్పడం జరిగింది.ఈ కార్యక్రమంలో శివంపేట్ మండల పిఏసిఎస్ చైర్మన్ చింతల వెంకట్రాంరెడ్డి,వైస్ చైర్మన్ వేణుగోపాల్ రెడ్డి,రవి నాయక్,తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ ప్రాంతాల్లో రెడ్ క్రాస్ సేవలు





దొంతి గ్రామంలో మెగా వైద్య క్యాంపు విజయవంతం..
రిటైర్డ్ ఐఏఎస్ అధికారి,రాష్ట్ర చైర్మన్ అజయ్ మిశ్రా..

**రామాయంపేట,మార్చి 28 (సూర్యరేఖ)** గ్రామీణ ప్రాంతాల్లో తమ సంస్థ దాతల సహాయ, సహకారాలతో సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్లు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర శాఖ చైర్మన్, రిటైర్డ్ ఐఏఎస్ అధికారి అజయ్ మిశ్రా వెల్లడించారు. శుక్రవారం శివంపేట మండలంలోని దొంతి గ్రామంలో తుప్రాన్ వివస్ టి ఇండస్ట్రీస్ సహకారంతో రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా వైద్య శిబిరానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. గ్రామీణ ప్రాంతాల్లో వైద్య ఆరోగ్య శిబిరాలు నిర్వహించడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు.. సేవా కార్యక్రమాల్లో రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు ముందుండి నడిపించాలని కోరారు. తూప్రాన్ లోని వివస్ టి ఇండస్ట్రీస్ సహకారంతో దొంతి గ్రామంలో క్యాంపు ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. అనంతరం రెడ్ క్రాస్ సోసైటీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సింగం శ్రీనివాసరావు,జిల్లా చైర్మన్ ఏలేటి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ. జిల్లాలో వివిధ ప్రాంతాల్లో రక్తదాన శిబిరాలు, మెగా వైద్య క్యాంపులు, ఇతర సేవా కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. కాగా దొంతి గ్రామంలో నిర్వహించిన ఉచిత వైద్య మెగా క్యాంపుకు అక్కడి ప్రజల నుండి మంచి స్పందన లభించింది. శివంపేట మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్లతోపాటు,మల్లారెడ్డి ఆసుపత్రికి చెం దిన డాక్టర్లు,డెంటల్ డాక్టర్లు శిబిరములో పాల్గొని పేషెంట్లకు వైద్య సేవలు అందించారు. ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సొసైటీ ప్రధాన కార్యదర్శి సుభాష్ చంద్రబోస్, జిల్లా కోశాధికారి డిజి శ్రీనివాస్ శర్మ,మేనేజ్మెంట్ కమిటీ సభ్యులు దేమే యాదగిరి మద్దెల సత్యం, దామోదర్ రావు,తోట శ్రీనివాస్, మద్దెల రమేష్, సతీష్,మాజీ జెడ్పిటిసి లక్ష్మీ కాంతా రావు,గ్రామ కార్యదర్శి రమేష్,తో పాటు శ్రీనివాస్, భాస్కర్ రెడ్డి, గిరి, తదితరులు పాల్గొన్నారు.



# మతసామరస్యానికి ప్రతీక ఇఫ్తార్ విందు

-ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందముల పరమేశ్వర్ రెడ్డి

**ఉప్పల్,మార్చి28(సూర్య రేఖ):** ఉప్పల్ నియోజకవర్గం ఏఎస్ రావు నగర్ డివిజన్ డిఏఈ కాలనీ కమలానగర్ లో ఇఫ్తార్ విందులో ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు. పవిత్ర రంజాన్ మాసం, ఉపవాస దీక్షలో ఉండే ముస్లిం సోదరుల కోసం ఏర్పాటు చేసే ఇఫ్తార్ విందు ఆత్మీయత మత సామరస్యానికి ప్రతీక అని పరమేశ్వర్ రెడ్డి అన్నారు. డిఏఈ కాలనీ కమలానగర్ జామా మసీద్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. సామూహిక నమాజ్ అనంతరం ఉపవాస దీక్ష చేపట్టిన ముస్లిం సోదరులకు ఫలహారాలు తినిపించి,ఉపవాస దీక్ష విరమింపజేశారు. అనంతరం పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ..అన్ని మతాలు చెప్పేది ఒకటేనని, మనుషులంతా సోదరభావంతో కలసి మెలసి ఉండాలని ఆయన ఆకాంక్షించారు. అనంతరం మైనారిటీ సోదరులకు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జామ మస్జీద్ (డిఏఈ) కాలనీ,కమలానగర్ ఎమ్మే రఫిక్ ప్రెసిడెంట్,అజీజ్,ఇక్బాల్,మసూద్,సమీర్,జనరల్ సెక్రెటరీ గులాం,రసూల్ కాజా,మజురుద్దీన్ కాజా, మొయినుద్దీన్,ఎస్ఎస్ హుస్సేనీ,ఎంఏ రషీద్ ఎం ఏ రహీం,ఉప్పల్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకారపు అరుణ్, ఏఎస్ రావు నగర్ డివిజన్ అధ్యక్షులు కేశెట్టి ప్రసాద్,సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొత్త అంజి రెడ్డి,బొజ్జ రాఘవరెడ్డి,విట్టల్ నాయక్, అజీజ్,భూపాల్ రెడ్డి,డివిజన్ జనరల్ సెక్రటరీ సుంకు శ్రీకాంత్ రెడ్డి,పెద్ది నాగరాజు, పెద్ది శ్రీనివాస్, లింగస్వామి,రమాకాంత్ రెడ్డి, డివిజన్ 2 ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ తాడూరి అనిల్ కుమార్,భద్రగామ నరసింహ,బాజీ భాష, సత్యనారాయణ,టి.శ్రీహరి,ముస్లిం సోదరులు, కాంగ్రెస్ పార్టీముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# క్షయ వ్యాధి నిర్మూళనలో అందరూ భాగస్వాములు కావాలి..

## రాజేంద్రనగర్ నియోజకవర్గం శాసనసభ్యులు టి.ప్రకాష్ గౌడ్

**రాజేంద్రనగర్,మార్చి28** క్షయ వ్యాధి నిర్మూళనకు ప్రతి ఒక్కరూ చొరవ చూపాలని రాజేంద్రనగర్ నియోజకవర్గం శాసనసభ్యులు టి.ప్రకాష్ గౌడ్ అన్నారు. వరల్డ్ టిబి డేను పురస్కరించుకుని రాజేంద్రనగర్ నియోజకవర్గంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా తెలంగాణ రాష్ట్ర శాసనసభ సభ్యులు టి.ప్రకాశ్ గౌడ్ టీబీ నిర్మూలనపై అవగాహన పెంచే ఐఈసీ ప్రచార సామగ్రిని ఆయన కార్యాలయంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే టి.ప్రకాశ్ గౌడ్ మాట్లాడుతూ. క్షయ వ్యాధి పూర్తిగా నయం చేయవచ్చని అన్నారు. సరైన అవగాహన లేని కారణంగా సమస్యగా మారిందన్నారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు టీబీ ముక్త్ భరత్ లక్ష్యాన్ని ముందుంచుకుని,ఉచిత పరీక్షలు,మందులు,పోషకాహార మద్దతు అందిస్తున్నట్లు తెలిపారు. ప్రజలందరూ దీనిపై అప్రమత్తంగా ఉండి,లక్షణాలు కనిపించిన వెంటనే పరీక్షలు చేయించుకోవాలని ప్రజలకు సూచించారు. అనంతరం హెల్త్ సూపర్వైజర్ రహీం మాట్లాడుతూ...టీబీ నిర్మూలనలో ప్రత్యేక హెల్త్ క్యాంపులు ఏర్పాటు చేసి,ప్రజలకు ఉచితంగా మైక్రోస్కోపీ పరీక్షలు,ఎక్స్-రే స్కానింగ్, రక్తపరీక్షలు అందిస్తున్నామన్నారు. టీబీ రోగులకు సరైన వైద్య సేవలు,పోషకాహారం అందించేందుకు కేంద్ర ప్రభుత్వం నిక్షేపం కింద ఆర్థిక సహాయాన్ని అందిస్తోందని తెలిపారు. టీబీ అలర్ట్ ఇండియా ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ కిరణ్ మాట్లాడుతూ..ఈ కార్యక్రమాల ద్వారా ప్రజల్లో టీబీ పట్ల ఉన్న అపోహలు తొలగించడమే కాకుండా వైద్య పరీక్షలు చేయించుకోవడానికి ప్రోత్సహిస్తున్నామన్నారు. ప్రతి ఒక్కరూ ఆరోగ్యంపై శ్రద్ధ వహించి,టీబీ లక్షణాలు కనిపించిన వెంటనే ప్రభుత్వ హాస్పిటల్స్‌లో ఉచితంగా అందుబాటులో ఉన్న వైద్య సేవలు వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టీయూ టిబి సూపర్వైజర్ నరేష్ కుమార్,హెల్త్ ప్రొఫెషనల్ మధుబాబు,టిబి అలర్ట్ ఇండియా ప్రోగ్రాం కోఆర్డినేటర్ కిరణ్,ఆశా కార్యకర్త పద్మలత పాల్గొన్నారు.



## రంజాన్ ఉపవాస దీక్షల సందర్భంగా ఇఫ్తార్ విందు ఇచ్చిన ఇలియాస్



**శివంపేట,మార్చి28(సూర్య రేఖ)** మెదక్ జిల్లా శివంపేట మండలంలోని గూడూరు,శివంపేట ముస్లిం సోదరులకు రంజాన్ పవిత్ర మాసం పురస్కరించుకొని ఉపవాస దీక్షల సందర్భంగా ముస్లిం సోదరులకు ప్రముఖ వ్యాపారవేత్త మోజం ఖురేష్,ఇలియాస్,ఇర్ఫాన్ కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో ఇస్తారు. విందును స్థానిక మసీదులో ఇచ్చారు. ఈ ఇఫ్తార్ విందుకు గ్రామంలోని ముస్లిం సోదరులు పెద్ద సంఖ్యలో హాజరై విందును స్వీకరించారు.

## వక్ఫ్ బోర్డు సవరణ బిల్లును ఉపసంహరించుకోవాలని ముస్లింల నిరసన



**మందమర్రి,మార్చి28(సూర్య రేఖ)** రాజ్యాంగానికి వ్యతిరేకంగా వక్ఫ్ బోర్డు వ్యవస్థను రద్దు చేస్తూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం చేసిన సవరణ బిల్లును ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ పట్టణంలోని ముస్లింలు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. పట్టణంలోని రెండవ జోన్ మదీనా మసీదులో జమాతే ఇస్లాం హింద్ ఆధ్వర్యంలో శుక్రవారం జుమ్మా నమాజ్ అనంతరం నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ముస్లిం పర్సనల్ లా బోర్డు మెంబర్ మహమ్మద్ ఇస్మాయిల్ సాహెబ్ మాట్లాడుతూ..ముసల్మాన్ వక్ఫ్ చట్టం 1923 ను రద్దు చేసి మదర్సాలను,మసీదులను,కబ్రస్థాన్,దర్గాలను,ఈద్గాలను నిర్వీర్యం చేసి తన ఆధీనంలో తీసుకోవాలనే ఉద్దేశ్యంతో కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం పార్లమెంటులో బిల్లు ప్రతిపాదన చేసేందుకు సిద్ధం అవుతుందని దీనిని వ్యతిరేకించాలని కోరారు. ఈ బిల్లుకు ముస్లిం పర్సనల్ లా బోర్డు వ్యతిరేకిస్తుందని ఆయన స్పష్టం చేశారు. వక్ఫ్ బోర్డు అధికారాలకు అడ్డుకట్ట వేయాలని భావిస్తోన్న ఈ బిల్లుతో ముస్లింలకు తీవ్ర నష్టం ఏర్పడుతుందని ఈ బిల్లును వెంటనే నిలిపివేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎండి షరీఫ్,ఎండి యాకూబ్,ఎండి బషీర్ తదితరులు పాల్గొన్నారు.

## మొదటి బహుమతి సాధించిన మెథొడిస్ట్ సూపర్ స్టార్ జట్టు







**అందోల్,మార్చి28(సూర్య రేఖ)** సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండల కేంద్రంలో గత పది రోజులుగా సాగిన రాయికోడ్ ప్రీమియర్ లీగ్ క్రికెట్ శుక్రవారం ప్రశాంతంగా ముగిసింది. మండల కేంద్రమైన రాయికోడ్ లో పది రోజులుగా ఇరు జట్ల మధ్య హెూరాహెూరీగా సాగింది. మొదటి నుంచి మెథడిస్ట్ సూపర్ స్టార్ జట్టు వరుస విజయాలు పొందుతూ వస్తూ ఫైనల్ చేరుకోని ఫైనల్లో స్ట్రైకర్ 11 జట్టు, మెథడిస్ట్ సూపర్ స్టార్ జట్టు హెూరాహెూరీగా తలపడ్డాయి. ఈ పోటీలో స్ట్రైకర్ 11 జట్టు మొదటి బ్యాటింగ్ చేసి 10 ఓవర్లలో 52 పరుగులు చేసి అలౌట్ అయింది. రెండవ బ్యాటింగ్ లో మెథడిస్ట్ సూపర్ స్టార్ జట్టు 9.3 ఓవర్లో లక్ష్యాన్ని ఛేదించారు. విజయాన్ని కైవసం చేసుకున్న మెథడిస్ట్ సూపర్ స్టార్ జట్టుకు రాయికోడ్ మండల మాజీ కో ఆప్షన్ మెంబర్ అబెద్ మొదటి బహుమతిగా రూ.30 వేలను మెథడిస్ట్ సూపర్ జట్టుకు అందించారు. రన్నర్ అప్ గా నిలిచిన స్ట్రైకర్ 11 జట్టుకు రాయికోడ్ గ్రామ యువ నాయకుడు నడిమి దొడ్డి రాజు రూ.15 వేలు బహూకరించారు. ఈ ఫైనల్ మ్యాచ్ లో రాయికోడ్ మండల తాజా మాజీ సర్పంచ్ కేదార్నాథ్ పాటిల్, రాయికోడ్ మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు చేవెళ్ల విఠల్, మండల మాజీవరం వైస్ చైర్మన్ తుకారం తదితరులు పాల్గొన్నారు.

# ఏప్రిల్ 7న జర్నలిస్టుల క్రికెట్ పోటీలు





**క్రీడల ద్వారా జర్నలిస్టుల ఐకమత్యానికి ప్రోత్సాహం..**
**క్రీడా స్ఫూర్తితో ఆడండి..**
**రాజేంద్రనగర్ జర్నలిస్ట్ అసోసియేషన్ క్రికెట్ పోటీల లోగో ఆవిష్కరణ..**
**క్రీడలతో స్నేహ సంబంధాలు పెంపొందుతాయి..**
**ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్**

**రాజేంద్రనగర్,మార్చి 28** విధి నిర్వహణలో ఎప్పుడూ బిజీగా ఉండే జర్నలిస్టులు సరదాగా ఆటగాళ్ల అవతారమెత్తాడం అభినందించదగ్గ విషయమని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ పేర్కొన్నారు.శుక్రవారం రాజేంద్రనగర్ సర్కిల్ జర్నలిస్టు అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏప్రిల్ 7 న శివరాంపల్లిలోని విజయ ఆనంద్ క్రీడా మైదానంలో నిర్వహిస్తున్న క్రికెట్ పోటీలకు సంబంధించిన లోగోను ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ...సమాజ సేవలో నిరంతరం తీవ్ర ఒత్తిడికి లోనయ్యే జర్నలిస్టులు క్రీడా పోటీలు నిర్వహించుకోవడం అభినందనీయమని ఎమ్మెల్యే పేర్కొన్నారు.క్రీడలతో మానసిక ఉల్లాసంతోపాటు స్నేహ సంబంధాలు పెంపొందుతాయన్నారు.పని ఒత్తిడి నుంచి కాస్త ఉపశమనం పొందేందుకు క్రీడలు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. జర్నలిస్టులు ప్రశాంతమైన వాతావరణంలో ఎలాంటి వివాదాలకు తావు లేకుండా పోటీల్లో పాల్గొనాలని సూచించారు. జర్నలిస్టులు సమాజానికి రెండు కళ్లులాంటివారన్నారు.వారు బాగుంటే సమాజం మరింతగా బాగుటుందని ఆయన ఆకాంక్షించారు.ప్రస్తుత పరిస్థితుల్లో వ్యాయామం లేక చాలామంది పనుల్లో బిజీ అవుతున్నారని, శారీరక శ్రమ కోసం తప్పనిసరిగా ఆటలు ఆడాలని చెప్పారు. జర్నలిస్టులకు ఎమ్మెల్యే అభినందనలు తెలిపారు. నిత్యం జర్నలిస్టులు తమ ఉద్యోగ బాధ్యతల్లో నిమగ్నమై ఉన్న వారికి ఈ క్రీడా పోటీలు ఉత్సాహాన్ని, ఉల్లాసాన్ని కలిగిస్తాయని అన్నారు. క్రికెట్ పోటీలు పూర్తి స్థాయిలో విజయవంతం కావాలని కోరారు. క్రికెట్ పోటీలో పాల్గొనే జర్నలిస్టులకు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ తరహా క్రికెట్ పోటీల వల్ల జర్నలిస్టులు అందరూ ఒకే వేదికపై



కలుసుకోవడానికి అవకాశం కలుగుతుందని, ఐక్యతకు దోహదం చేస్తుంద న్నారు.ఈ కార్యక్రమంలో బచ్చు అంజయ్య గుప్తా, అప్పారెడ్డి గూడెం భీమయ్య, మేకల దామోదర్ రెడ్డి, ఎ.పి.చారి, బాలసుబ్రహ్మణ్యం, మెక్కొండ ప్రేమ్ రాజ్,వర్కాల చందు,బుడిగెళ్ళ బాబురావు కొరని మహేష్,శివ చరణ్ గౌడ్,గద్దె యాదగిరి శ్రీకాంత్ అనిల్, సందీప్ కపూర్, ప్రశాంత్ రెడ్డి పవన్ భారతి, గౌస్,గోంగూర శ్రీనివాస్, పెండెం రవీందర్, వినోద్,కోట సాయి సాయి ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# మహనీయుల గొప్పతనాన్ని భావి తరాలకు తెలియజేయాలి





**-స్పీకర్ గడ్డం ప్రసాద్**

**రాజేంద్రనగర్,మార్చి 28** మహనీయుల ఉత్సవాలను నిర్వహించుకుంటూ భావితరాలకు వారి ఔన్నత్యాన్ని తెలియజేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ అన్నారు.శుక్రవారం రాజేంద్రనగర్ సర్కిల్ జై భీమ్ జై రామ్ జయంతి ఉత్సవ కమిటీ -2025 తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ చేతుల మీదుగా డాక్టర్ బాబు జాగ్జీవన్ రామ్,డాక్టర్ బిఆర్ అంబేద్కర్,ల జయంతి ఉత్సవాల వాల్ పోస్టర్ ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మహనీయుల జయంతి ఉత్సవాలకు హాజరు కావాలని గడ్డం ప్రసాద్ కుమార్‌ను కోరారు.ఈ మేరకు ఆయన సానుకూలంగా స్పందించినట్లు కమిటీ సభ్యులు వివరించారు.ఈ కార్యక్రమంలో ఉత్సవాల కమిటీ అధ్యక్షుడు ఎడ్లకాడి సూర్యం,ప్రధాన కార్యదర్శి దాసరి రమేష్, కోశాధికారి మంగలారం శ్రీనివాస్, వ్యవస్థపాక అధ్యక్షులు పోయిల జీవన్ దాస్,వర్రి లలిత్ తులసిరామ్,మాజీ అధ్యక్షులు గోల్కొండ రాజ్ కుమార్,పంభాల రాజు,రగడం పల్లి శ్రావణ్, జాన్ పాల్,గడ్డం సామెల్,ఆదిరాల రవి,జోగి శ్రీనివాస్, ఎడ్లకాడి చంద్ర శేఖర్, అసునూరి బాబురావు,బర్ల సుమన్, వెంకటరమణ, కవ్వగూడెం జనార్ధన్, గౌతమ్, గుంటి రమేష్, నర్సింగ్ రావు, పలుగుచెరువు మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బీఆర్ఎస్ యువ నాయకుడు శివకుమార్ జన్మదిన వేడుకలు

**-కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన మణికొండ బీఆర్ఎస్ నాయకులు**





**మణికొండ,మార్చి 28**మణికొండ భారత రాష్ట్ర సమితి యువ నాయకుడు శివకుమార్ ముదిరాజ్ నిండు నూరేళ్లు సంతోషంగా ఉంటూ ప్రజా సేవకు అంకితమై పని చేయాలని ఆ పార్టీ అధ్యక్షులు సీతారాం ధూళిపాళ ఆకాంక్షించారు. బీఆర్ఎస్ నాయకుడు శివకుమార్ ముదిరాజ్ జన్మదినంను పురస్కరించుకొని మధ్యాహ్నం అన్న ప్రసాద వితరణ,మంచినీటి వితరణ నిర్వహించారు.ఈ మేరకు సంఘం శ్రీకాంత్, మల్లపురం శ్రీనివాస్,ఉసేన్,తిరుపతి, ప్రసాద్, చింటూ తదితరులు సహకరించారు. అనంతరం సీతారాం ధూళిపాళ ఇంట్లో శివ పుట్టిన రోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కుంబగళ్ళ ధనరాజ్, గుట్టమీది నరేందర్,అందె లక్ష్మణ్ రావు,సంఘం శ్రీకాంత్,యాలాల కిరణ్,షేక్ ఆరీఫ్ మహమ్మద్ రేఖ,సుమనళిని, చిలుకూరు బాలాజీ, తిరుపతి, ఉసేన్,గోపి సాగర్, చింటూ, శేఖర్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఉప్పల్ కార్పోరేటర్ రజితా పరమేశ్వర్ రెడ్డి



**ఉప్పల్,మార్చి28(సూర్యరేఖ)** పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని ఉప్పల్ సెవెన్ హిల్స్ కాలనీ మస్జీద్ ఉల్ అక్సా కమిటీ మజ్జీద్ ఈఫ్తార్ విందులో ఉప్పల్ కార్పొరేటర్ రజిత రెడ్డి పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో మస్జీద్ ప్రెసిడెంట్ అఫ్జల్ ఖాన్,వర్కింగ్ ప్రెసిడెంట్ సయ్యద్ యూసుఫ్ ఖాన్,ఉపాధ్యక్షులు షేక్ సుఫ్ సత్తార్,ఎండి ఇమాముద్దీన్,ఎండి అలీమ్, ఎండి ఖలీల్,ప్రధాన కార్యదర్శి షేక్ భాష,సంయుక్త కార్యదర్శి, సయ్యద్ అజ్గర్,ఎండి అప్సర్,షేక్ రన్ బాషా,ట్రెజరర్ మహమ్మద్ జాకీర్ అమీద్, ఆర్గనైజర్ దస్తగిరి భాష,షేక్ ఖదీర్ భాష,షేక్ రుక్మాన్,షేక్ చాంద్ బాషా, సభ్యులు షేక్ ఖాదర్ వలీ,షేక్ మస్తాన్ వలి,మహమ్మద్ హుస్సేన్, పద్మావతి కాలనీ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి,సల్ల ప్రభాకర్ రెడ్డి,ప్రేమ్ గౌడ్, ప్రశాంత్ రెడ్డి,బాబి తదితరులు పాల్గొన్నారు.

## గోల్ బంగ్లా బస్తీలో ముస్లిం మహిళలకు రంజాన్ తోఫా



**బెల్లంపల్లి,మార్చి28(సూర్య రేఖ)** పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా గౌస్ ఏ ఆజాం వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో 4వ వార్డు గోల్ బంగ్లా బస్తీలో ముస్లిం మహిళలకు రంజాన్ తోఫాను బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ మున్నిమంద రమేష్ అందజేశారు.ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై తోఫాను అందించారు.ఈ కార్యక్రమంలో చిప్ప మనోహర్,కాంగ్రెస్ పార్టీ నాయకులు,మత పెద్దలు గౌస్ ఏ అజమ్,వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు షేక్ మహ్మద్ ముక్తార్ ఖధీర్,గౌస్ ఏ అజమ్ వెల్ఫేర్ సొసైటీ కోశాధికారి షేక్ సాబీర్,కాంగ్రెస్ పార్టీ నాయకులు ఖదీర్,జమ్మికుంట విజయ్,షేక్ ఆఫ్సర్,ప్రతాప్,సత్తిబాబు,కుంబాల రాజేష్,వెంకీ, ఇజాజ్,ఖలీల్,ముస్లిం సోదరీ సోదరిమణులు తదితరులు పాల్గొన్నారు.

## ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎమ్మెల్యే బొజ్జు పటేల్




**ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా,మార్చి28(సూర్య రేఖ)** మంచిర్యాల జిల్లా జన్నారం మండలం మదీనా మస్జిద్ లో శుక్రవారం ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ఖానాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే వెడమ బొజ్జోపటేల్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.అనంతరం ఆయన మాట్లాడుతూ. ముస్లింలకు రంజాన్ పవిత్ర మాసంలో కఠిన ఉపవాస దీక్షలు పాటించడం ముస్లింల ఘనత అన్నారు.వినయ, విధేయత, సాంస్కృతి, సోదర భావం చూపిస్తూ అందరూ కలిసిమెలిసి ఉండడం ఐక్యతను చాటుతుందన్నారు. హిందూ,ముస్లింల పండుగలు కలిసి వస్తుండడంతో హిందూ ముస్లింలందరూ శాంతి యుతంగా పండుగలను జరుపుకోవాలని తెలిపారు. కొన్ని రాజకీయ పార్టీలు ఓట్ల లబ్ధి కోసం మతకలహాలను రెచ్చగొట్టడానికి ప్రయత్నిస్తున్నాయని,అలాంటి పార్టీలను పట్టించుకోకుండా మన పని మనం చేసుకుంటూ వెళ్ళినప్పుడే మన కర్తవ్యంలో ముందుకు సాగుతామని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో జన్నారం మండల కేంద్రానికి చెందిన ముస్లిం సోదరులతో పాటు హాఫీజ్, న్నారం మండల ఏఎంసి మార్కెట్ కమిటీ చైర్మన్ లక్ష్మీనారాయణ,ఈద్గా కమిటీ మెంబర్ రజాక్ తదితరులు పాల్గొన్నారు.

# ఇఫ్తార్ విందులు మత సామరస్యానికి ప్రతీక





- రాజేంద్రనగర్ బీఆర్ఎస్ ఇంచార్జ్ పట్లోళ్ల కార్తీక్ రెడ్డి

**రాజేంద్రనగర్,మార్చి28** ఇఫ్తార్ విందులు మత సామరస్యానికి ప్రతీక అని రాజేంద్రనగర్ బీఆర్ ఎస్ ఇంచార్జ్ పట్లోళ్ల కార్తీక్ రెడ్డి అన్నారు. రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని బుద్వేల్ గ్రామంలో ముస్లిం మైనారిటీ సోదరులు,పార్టీ డాక్టర్ కోరని రవీందర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఇఫ్తార్ విందులో ఆయన పాల్గొన్నారు.పవిత్ర రంజాన్ మాసంలో పాటించే ఉపవాస దీక్షలు ఎంతో భక్తి శ్రద్ధలతో పాటిస్తారని,అల్లా ఆశీస్సులు ఎల్లప్పుడూ అందరికీ ఉండాలని కోరారు.మత పెద్దలతో ప్రత్యేక ప్రార్థన నిర్వహించిన..అనంతరం ముస్లిం సోదరులకు ఉపవాస దీక్షను విరమింపజేశారు. ఈ సందర్భంగా కార్తీక్ రెడ్డి మాట్లాడుతూ. ముస్లిం సోదరులతో కలిసి ఇఫ్తార్ విందులు నిర్వహించుకోవడం సంతోషంగా ఉందన్నారు. రంజాన్ మాసం మతసామారాస్యానికి ప్రతికగా నిలుస్తుందన్నారు. ఇఫ్తార్ విందులతో సోదర భావం పెంపొంది, ప్రజల మధ్య ఐక్యత పెరుగుతుందన్నారు.అల్లా ఆశీస్సులతో ప్రతి ఒక్కరు సుఖశాంతులతో ఉండాలని ఆకాంక్షించారు.ముస్లిం సోదరులకు ముందస్తుగా రంజాన్ పండుగ శుభాకాంక్షలు పట్లోళ్ల కార్తీక్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటీ మెంబర్లు ప్రెసిడెంట్ నయీమ్,సయ్యద్ సాదిక్, షంషీర్, మజీద్,మహమ్మద్,షేక్ పైసల్, అహ్మద్ షేక్ ఫాద్,షేక్ యూసుఫ్,సాయి గౌడ్, ఆదిత్య, ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ ద్వారా దేవదాస్, సుభాష్ రెడ్డి,శ్రీ వర్ధన్ రెడ్డి,ధర్మారెడ్డి, ముక్రమల్లి, సులేమాన్ నగర్ డివిజన్ ప్రెసిడెంట్ జహీర్, గడ్డం సామ్యూల్,తదితరులు పాల్గొన్నారు.

## మైలార్ దేవ్‌పల్లి డివిజన్‌లో మంచినీటి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి..

మానవ సేవే మాధవ సేవా డైరెక్టర్ స్వప్న



**రాజేంద్రనగర్,మార్చి28** రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని మైలార్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలో ప్రజలు మంచినీటి సమస్యలు ఎదుర్కొంటున్నారని, పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని మానవ సేవే మాధవ సేవా డైరెక్టర్ స్వప్న అన్నారు.టీఎన్జీఓఎస్ కాలనీలో మంచినీటి సరఫరా సమయానికి అందకపోవడం వల్ల కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నార న్నారు. కాలనీలో ప్రజలు నీటి కోసం తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారని, రోజువారీ పనులు చేయడానికి కూడా మంచినీరు దొరక్క అవస్థలు పడుతున్నారని తెలిపారు.ప్రస్తుత పరిస్థితుల్లో బోర్ వాటర్ అందుబాటులో లేకపోవడం,పూర్తిగా మంచినీటి సరఫరాపైనే ఆధారపడాల్సిన పరిస్థితి దాపురించిందన్నారు. అయితే,అనుకున్న సమయానికి నీరు రాకపోవడం వల్ల కాలనీవాసులు మానసిక,కష్టాలు పడుతున్నారని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు.ఇప్పటికే స్థానికులు ఈ సమస్యపై అధికారుల దృష్టికి తీసుకెళ్లినా,ఎలాంటి సమాధానం రాకపోవడం దిగ్భ్రాంతికి గురిచేస్తుందని స్వప్న తెలిపారు.సంబంధిత అధికారులు వెంటనే స్పందించి కాలనీలో నెలలుగా పెండింగ్‌లో ఉన్న సమస్యను పరిష్కరించాలని సంస్థ తరపున డిమాండ్ చేశారు.

## ఒకే దేశం..ఒకే ఎన్నిక..అమలు చేయాలని బిజెపి కార్యకర్తల సమావేశం



**రామకృష్ణాపూర్,మార్చి28(సూర్య రేఖ)** ఎన్నికల వ్యయాన్ని తగ్గించే లక్ష్యంతో దేశంలోని అన్ని ఎన్నికలను ఒకే రోజు నిర్దిష్ట కాలంలో నిర్వహించాలని,ఒకే దేశం ఒకే ఎన్నిక సమావేశాన్ని క్యాతనపల్లి మునిసిపాలిటి రామకృష్ణాపూర్ పట్టణ బిజెపి కార్యాలయంలో బిజెపి కార్యకర్తలతో నిర్వహించారు.శుక్రవారం పట్టణ అధ్యక్షుడు దన్ సింగ్ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా అధ్యక్షుడు నగునూరి వేంకటేశ్వర గౌడ్,వన్ నేషన్ వన్ ఎలక్షన్ జిల్లా కన్వీనర్ దుర్గం ఆశోక్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ఒకే ఎన్నిక భాజపా ఎజెండా కాదని దేశ ఏజెండా అని పేర్కొన్నారు.ఒకే దేశం ఒకే ఎన్నిక విధానం అమలులోకి వస్తే అనేక ప్రయోజనాలు ఉన్నాయని,తరచూ ఎన్నికలు జరగడం వల్ల సమయం వృధా అవుతుందని,ఇది అభివృద్ధికి విఘాతమని అన్నారు.భారతదేశంలోని బిజెపి కార్యకర్తలు ముదుండి కార్యక్రమాన్ని బలోపేతం చేయాలని అన్నారు.ఈ కార్య క్రమంలో బిజెపి సీనియర్ నాయకుడు ఆరుముల పోశం,పిట్టల రవి,వేముల అశోక్,దండు రాజేందర్,బంగారు గోపాల్,కట్ట ఈశ్వరా చారి,శెట్టి రమేష్,శ్రీలత,లక్ష్మి,మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## అనుమానాస్పదంగా మృతి చెందిన పాస్టర్ ప్రవీణ్ మృతికి కారకులైన వారిని వెంటనే శిక్షించాలి



**ఆందోల్,మార్చి28(సూర్య రేఖ)** ఈ నెల 27 వ తేదీన అనుమాస్పదంగా మృతి చెందిన పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతి పట్ల రాయికోడ్ మండలంలోని రాయికోడ్ యాక్స్ రోడ్డులో పలువురు పాస్టర్లు,స్థానిక యువకులు ప్రగాఢ సానుభూతి తెలిపారు.అనంతరం పలువురు పాస్టర్లు మాట్లాడుతూ..క్రైస్తవులు అంటే ఎవరికి హాని చేసే వాళ్ళు కాదు,క్రైస్తవులు అంటే నిత్యం దేశం కోసం,రాష్టం కోసం దేశ నాయకుల కోసం ప్రార్ధనలు చేసేవారు క్రైస్తవులు అని అన్నారు.ఎప్పటికి,ఎవరికి హాని చేసేవారు కాదని,శాంతియుతంగా రాయికోడ్ యాక్స్ రోడ్డులో చీమ్నపూర్ లో క్యాండిల్ ర్యాలీ నిర్వహించి 2 నిమిషాలు మౌనం పాటించారు.వెంటనే అధికారులు విచారణ చేపట్టి పాస్టర్ మృతికి కారకులైన వారు ఎంతటి వారైనా వదిలిపెట్టొద్దని పాస్టర్లు,యువకులు తెలిపారు.

# కాంగ్రెస్ మంత్రివర్గంలో మాదికులకు పదవి ఇవ్వాలి

మాదిగ అమరవీరుల త్యాగాల ఫలితం తెలంగాణ రాష్ట్రం,,,,,
మేధావులైన ఎంపీ స్థానాలలో మాదిగల నాయకులపై చిన్నచూపు తగదు,,,
జిల్లా మాదిగ జేపీసీ అధ్యక్షులు కర్రే రమేష్,,,,,



**రామాయంపేట,మార్చి28(సూర్య రేఖ)** తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం మంత్రివర్గ విస్తరణలో పార్టీలోని మాదిగ నాయకులకు ఎమ్మెల్యేలకు, ఎంపీలకు,ఎమ్మెల్సీలకు మంత్రి పదవిలో స్థానం కల్పించాలని మెదక్ జిల్లా మాదిగల జేఏసీ అధ్యక్షులు కర్ర రమేష్ ఒక ప్రకటనలో కోరారు.ఎన్నో సంవత్సరాలుగా ఎంపీలుగా గెలిచిన మాదిగ నాయకులపై చిన్న చూపు జరుగుతున్నదని అన్నారు.ఇప్పటికైనా రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి తప్పనిసరిగా మంత్రివర్గ విస్తరణలో మాదిగ నాయకులకు మంత్రి పదవి ఇవ్వాలని డిమాండ్ చేశారు.తెలంగాణ పోరాటంలో మాదిగ అమరవీరులు తమ ప్రాణాలను ఆస్తులను జీవిత సర్వస్వములను అర్పించారన్నారు.ముఖ్యమంత్రి తప్పనిసరిగా చొరవ తీసుకొని మాదిగ నాయకులకు మంత్రి పదవి ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు.

## పార్లమెంట్లో బీసీ కులగణన చేపట్టాలి,,,,,

అసెంబ్లీలో జరిగిన 42 శాతం బిసి రిజర్వేషన్ పార్లమెంట్ ఏకగ్రీవంగా ఆమోదించాలి,,,,
ఏప్రిల్ రెండో తేదీన ఢిల్లీ జంతర్మంతర్ వద్ద బిసి జాతీయ నాయకుల ప్రదర్శన,,,,
ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద నిరసన కార్యక్రమం పోస్టర్ విడుదల,,,,



**రామాయంపేట్,మార్చి28(సూర్య రేఖ)** తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో బీసీ 42 శాతం రిజర్వేషన్ పై ఏకగ్రీవ తీర్మానం చేసిన సందర్భంగా పార్లమెంట్లో కూడా ఏకగ్రీవంగా భవిష్యత్తుగా తీర్మానం చేయాలని ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద ఏప్రిల్ 2 వ తేదీన జరగనున్న బీసీ గర్జన ధర్నా నిరసన కార్యక్రమాలకు పోస్టర్ విడుదల కార్యక్రమాన్ని రామాయంపేట పట్టణంలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి హాజరైన బీసీ సంక్షేమ గౌరవ అధ్యక్షులు మెట్టు గంగారం పాల్గొని మాట్లాడుతూ..తక్షణమే 42 శాతం అసెంబ్లీలో ఏకగ్రీవంగా ఆమోదించిన బీసీ రిజర్వేషన్లు పార్లమెంట్లో ఏకగ్రీవంగా ఆమోదించాలని ఆయన అన్నారు.అందుకే ఏప్రిల్ 2వ తేదీన ఢిల్లీలోని జంతర్మంతర్ వద్ద నిరసన ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో పోచమ్మ,గణేష్,సున్కోజి దామోదర్,పామిడి సిద్ధ రావు,భూమ కిషన్, పచ్చంటి రాము,అల్లరి వెంకటేష్ రెడ్డి,మైన నరేష్,పిట్ల శ్రీశైలం అధికారులు పాల్గొన్నారు.

## విద్యుత్తు ఫోర్ మెన్ గా పదోన్నతి పొందిన యాదయ్య

ఎస్ఈ వెంకన్న చేతుల మీదుగా నియామక పత్రం
అందుకున్న యాదయ్య



**రాజేంద్రనగర్,మార్చి 27** రాజేంద్రనగర్ విద్యుత్ డివిజన్ లో సీనియర్ లైన్ ఇన్స్పెక్టర్గా పనిచేస్తున్న యాదయ్య ఫోర్ మెన్ గా పదోన్నతి పొందారు శుక్రవారం మెహదీపట్నంలోని నాన్నల్ నగర్ లోని చౌరస్తాలోని రాజేంద్రనగర్ విద్యుత్ సర్కిల్ కార్యాలయంలో ఎస్ ఈపి వెంకన్న చేతుల మీదుగా పదోన్నతి పొందిన యాదయ్య ఫోర్ మెన్ గా ధ్రువీకరణ పత్రాన్ని అందుకున్నారు.ఈ కార్యక్రమంలో సర్కిల్ ఎస్ఏఓ లోకేశ్వరయ్య పర్సనల్ ఆఫీసర్ బిందు,విద్యుత్ ఎస్సీ,ఎస్టీ ఉద్యోగుల సంఘం సర్కిల్ వర్కింగ్ ప్రెసిడెంట్ చంద్రమౌళి,జూనియర్ అకౌంట్స్ ఆఫీసర్ శ్రీనివాస, వెంకటస్వామి,సీనియర్ అసిస్టెంట్లు సురేష్,రాజు, రమాదేవి జూనియర్ అసిస్టెంట్ రాజేంద్రనగర్ ప్రెసిడెంట్ కృష్ణ, డివిజన్ సెక్రెటరీ మహేష్, సంపత్ నరసింహ, సర్కిల్ బాడీ వెంకటేష్, అర్జున్, చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## రామాయంపేటలో కాంగ్రెస్ నాయకుడు మైనంపల్లి హనుమంతరావు ఇఫ్తార్ విందు,,,,,

ముస్లింలకు మైనంపల్లి రంజాన్ కానుక,,,,,
సహ పంక్తిలో ముస్లింలతో హనుమంతరావు భోజనం,,,,



**రామాయంపేట,మార్చి28(సూర్య రేఖ)** రంజాన్ సందర్భంగా రామాయంపేట పట్టణంలోని ముస్లింలకు మల్కాజ్గిరి మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ నాయకుడు పెద్ద ఎత్తున ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశాడు.ఈ సందర్భంగా ఆయన మసీదులో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ముస్లింలతో సహా పంక్తిలో కూర్చుని విందు ఆరగించాడు. పండ్లు,పాలు ఇతర పదార్థాలతో ఇఫ్తార్ విందును ఆడంబరంగా అద్భుతంగా అలరించారు.ఈ కార్యక్రమంలో టిపిసిసి కార్యదర్శి సుప్రభాత్ రావు,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఏసు గారి రమేష్ రెడ్డి,జిల్లా అధ్యక్షులు యుగంధర్ రావు,అధికార ప్రతినిధి పల్లె రామచంద్రన్ గౌడ్,మాజీ ఎంపీటీసీ నాగులు,పట్టణ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి అల్లాడి వెంకటేష్,దోమకొండ డాకి స్వామి,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# తాండూర్ పోలీస్ ఆధ్వర్యంలో నకిలీ విత్తనాలపై అవగాహన


## నకిలీ పత్తి విత్తనాలు విక్రయిస్తే చట్టరీత్యా చర్యలు తప్పవు

### తాండూర్ ఎస్సై కిరణ్ కుమార్



**బెల్లంపల్లి,మార్చి28(సూర్య రేఖ)** రామగుండం కమిషనర్ ఆఫ్ పోలీస్ అంబర్ కిషోర్ జా,మంచిర్యాల డిసిపి ఏ.భాస్కర్, ఉత్తర్వుల మేరకు బెల్లంపల్లి ఏసిపి రవికుమార్,తాండూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కుమారస్వామి ఆదేశాలతో తాండూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో గోపాల్ నగర్ గ్రామంలో శుక్రవారం నకిలీ పత్తి విత్తనాలపై పోలీసు,వ్యవసాయ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో అక్కడి రైతులకు అవగాహన కల్పించారు.నకిలీ విత్తనాలు వాడడం వల్ల భూమి సారవంతం కోల్పోయి రానున్న రోజుల్లో పంట దిగుబడి తగ్గుతుందన్నారు.అదేవిధంగా పర్యావరణంపై కూడా ప్రభావం చూపే అవకాశం ఉందన్నారు.కౌలు రైతులు కూడా ఈ నకిలీ విత్తనాలను వాడడం వల్ల భూసారం దెబ్బతింటుందని ఈ నకిలీ విత్తనాలు వాడటం వల్ల రెండు మూడు క్వింటాళ్లు అధిక లాభం వస్తుందని,ఆశపడితే పంట నష్టపోయిన తర్వాత కూడా మీకు ప్రభుత్వం నుండి ఎలాంటి నష్టపరిహారం వాటిల్లదన్నారు.నకిలీ పత్తి విత్తనాలు ఎట్టి పరిస్థితుల్లో వాడకూడదని ఒకవేళ గుట్టుచప్పుడు కాకుండా దొంగ చాటున వీటిని పంట పొలాల్లో విత్తనాలు నాటుతున్నారని సమాచారం అందిన వెంటనే అక్కడికి వచ్చి పట్టుకొని చట్టరీత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.ప్రతి ఒక్క రైతు ఫెర్టిలైజర్ దుకాణాల్లో వ్యవసాయానికి సంబంధించిన ఏ విత్తనాలు తీసుకున్న తప్పనిసరిగా రసీదును తీసుకోవాలని అదేవిధంగా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో వారు చెప్పే సూచనలు పాటిస్తే మీకు అధిక దిగుబడి రావడంతో పాటు లాభాలు కూడా రావడం జరుగుతుందన్నారు.ఈ గ్లైపోసిట్ నకిలీ విత్తనాలు వాడడం వల్ల రైతులకు చర్మ సంబంధిత వ్యాధులు కూడా వచ్చే అవకాశం ఉంది కాబట్టి ఎవరు కూడా ఇలాంటి నకిలీ విత్తనాలు అమ్మడం,కొనడం కానీ చేయకూడదని అదే విధంగా ఏ గ్రామంలోనైనా ఈ యొక్క నకిలీ విత్తనాలు అమ్మినట్లు తెలిస్తే వెంటనే పోలీసు వారికి తెలియపరచాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో తాండూర్ మండల వ్యవసాయ అధికారిని సుష్మ,మాదారం ఎస్సై సౌజన్య,భీమిని ఎస్సై విజయ్ కుమార్,ఏఈఓ శంకర్ తో పాటు గ్రామ పెద్దలు,రైతులు పాల్గొన్నారు.

# రైతుల సంక్షేమమే సహకార సంఘాల లక్ష్యం





### 52వ మహాజన సర్వసభ్య సమావేశం

### ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి

**తుర్కయంజాల్,మార్చి28(సూర్య రేఖ)** రైతుల సంక్షేమమే ధ్యేయంగా సహకార సంఘాలు పనిచేస్తాయని తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలో 52వ సర్వసభ్య సమావేశం శుక్రవారం ఏర్పాటు చేయడం జరిగింది.టెస్కాబ్ వైస్ చైర్మన్ డిసిసిబి చైర్మన్ కొత్త కుర్మా సత్తయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి విచ్చేసి మాట్లాడుతూ..రాబోయే రోజుల్లో రైతుల కొరకు అనేక సంక్షేమ పథకాలు అందజేస్తారని,2023-24 ఆర్థిక సంవత్సరంలో ఇప్పటి వరకు సంఘం జరిపిన లావాదేవీల నివేదికను మీ ముందు ఉంచుటమైందన్నారు. సంఘం ఎన్నడూ లేని విధంగా లాభాలలో నడుస్తుందని అన్నారు. తుర్కయంజాల్ రైతు సేవ సహకార సంఘంలో ఉండి ఒక్క వ్యక్తి చనిపోతే సంఘము నుండి కుటుంబ సభ్యులకు రూ.25 వేల చొప్పున వారి కుటుంబ సభ్యులకు అందజేయడం జరుగుతుందన్నారు. అదేవిధంగా వ్యవసాయ పనిముట్లు, యంత్రం పరికరములు, పవర్ విడర్స్, షాప్ కట్టర్స్, టార్పలిన్,(కవర్లు) పిచుకారి పంపులపై సభ్యుడిని సంఘమే భరించి రైతులకు అందజేస్తున్నామన్నారు.2018లో 308 మంది రైతులకు రుణమాఫీ అయిందన్నారు. కోహెడలో 5 ఎకరాల స్థలంలో రుణం ద్వారా 5 వేల మెట్రిక్ తన్నుల సామర్థ్యం గల గోదాం, 1500 వందల మెట్రిక్ టన్నుల గోదాములు పూర్తయ్యిందన్నారు. రైతులకు వడ్లు హెడ గోదాంలో ఆరబెట్టుకోవచ్చని అన్నారు. రైతులకు టాక్టర్లు,జెసిబి,స్కూలు విద్యార్థులకు రూ.40 లక్షల వరకు లోన్ ఇవ్వబడునని తెలియజేశారు.కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎన్నో అభివృద్ధి పథకాలు ఏర్పాటు చేశామన్నారు. ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి రైతులకు అండగా ఉంటూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూస్తున్నాడని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి కొత్త కుర్మా శివకుమార్,టీపీసీసీ సభ్యులు కాకుమాన్ సునీల్,సంఘం ఉపాధ్యక్షులు కొత్త రాంరెడ్డి డైరెక్టర్లు చెక్క లక్ష్మమ్మ,సామ సంజీవరెడ్డి,కూతడి నర్సింగరావు,వంగేటి లక్ష్మా రెడ్డి,కోంద్రు స్వప్న, చాపల యాదగిరి,శీలం లక్ష్మమ్మ,జక్క కృష్ణారెడ్డి, సామ సత్యనారాయణ రెడ్డి,జక్క రాంరెడ్డి, జిట్టా భార్గవి సంఘం సీఈవో వై.రాందాస్,ఎలిమినేట్ నరసింహారెడ్డి,కందాల బల్దేవ్ రెడ్డి,అనిల్ రెడ్డి రైతులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆలయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆర్డీఓ కార్యాలయం వద్ద ఫ్రిజ్ ఏర్పాటు..

### కలెక్టర్ చేతుల మీదుగా ప్రారంభం



**మంచిర్యాల,మార్చి 28(సూర్యరేఖ)** రైతుల శ్రేయస్సు కోసం సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్న ఆలయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నరహరి ఐఏఎస్ ఆదేశాల మేరకు మంచిర్యాల ఆర్డీఓ గూడూరు శ్రీనివాస్ సూచన మేరకు,రైతులకు త్రాగునీటి సదుపాయాన్ని కల్పించేలా ఆర్డీఓ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన వాటర్ ప్యూరిఫైయర్ ఫ్రిజ్ ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంచిర్యాల జిల్లా కలెక్టర్ దీపక్ కుమార్ పాల్గొని నీటి శ్యుద్ధి ప్లాట్ ఫ్రిజ్ ను ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ...ఆలయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రైతులకు మేలును చేకూర్చే ఇలాంటి చర్యలు మరింత ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని మంచిర్యాల జిల్లా కలెక్టర్ దీపక్ కుమార్ అభిప్రాయపడ్డారు.

**- రైతుల కష్టాలు సేవా సంకల్పం..**

రోజూ వందలాది రైతులు తమ సమస్యల పరిష్కారం కోసం ఆర్డీఓ కార్యాలయాన్ని సందర్శిస్తుంటారు. పొడిబారిన వాతావరణంలో వేడికి తట్టుకోలేక పోవడం,తాగునీటి కోసం ఇబ్బంది పడటం తరచూ కనిపించే సమస్యలు ఈ దృష్టితో ఆర్డీఓ గూడూరు శ్రీనివాస్ రైతుల కోసం కార్యాలయ ఆవరణలోనే వాటర్ ప్యూరిఫైయర్ ఫ్రిజ్ ఏర్పాటు చేయాలని సూచించారు.

**- దాతల ఔదార్యం సామాజిక బాధ్యత..**

ఈ గొప్ప కార్యక్రమానికి నక్షత్ర ఏర్ ఇన్ఫ్రా హైట్స్ సంస్థ చైర్మన్స్ కాంపాటి అనిల్,చిర్ర రాజు తగిన ఆర్థిక సహకారం అందించారు.సంస్థ చైర్మన్స్ మాట్లాడుతూ...మంచి కార్యక్రమాలు చేయటంలో సంస్థ ముందుతుందనీ స్పష్టం చేశారు. సహకారంతోనే ఈ మంచి కార్యం కార్యరూపం దాల్చిందనీ,రైతుల కోసం ఏ చిన్న సహాయమైనా చేయగలిగితే మన బాధ్యతను నెరవేర్చినట్టే అని ఆర్డీఓ గూడూరు శ్రీనివాస్ తెలియజేశారు.సేవలో ముందుండే ఆలయ ఫౌండేషన్ రైతుల శ్రేయస్సు కోసం ఆలయ ఫౌండేషన్ నిరంతరం పనిచేస్తోందనీ, భవిష్యత్తులో ఇంకా మరిన్ని సేవా కార్యక్రమాలను చేపట్టాలని సంస్థ ప్రతినిధులు తెలిపారు.ఈ సేవా కార్యక్రమంలో నక్షత్ర సభ్యులు పాల్గొన్నారు.

# కాట్రియాల దేవాలయాలకు విద్యుత్ సరఫరాపై స్పందించిన విద్యుత్ అధికారులు



**రామాయంపేట,మార్చి28(సూర్యరేఖ)** మెదక్ జిల్లా రామాయంపేట మండలం కాట్రియాల గ్రామంలో ఎస్సీ ఉపకులాలు మాల,మాదిగ పోచమ్మ దేవాలయాలకు విద్యుత్ సరఫరా లేక ఇబ్బంది అవుతున్న విషయంలో గ్రామంలో ఇండ్లపై నుండి ఉన్న 11 కేవీ విద్యుత్ లైను ఊరు బయటకు వేయడం గురించి శుక్రవారం మెదక్ జిల్లా యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ కమ్మరి రమేష్ చారి ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు దృష్టికి తీసుకువెళ్లారు.వెంటనే స్పందించి విద్యుత్ శాఖ అధికారి ఎస్ఈకి సమస్య పరిష్కరించాలని ఆదేశించారు.అనంతరం విద్యుత్ అధికారికి లేక ఇవ్వగా వారు కూడా సానుకూలంగా స్పందించి సింగిల్ ఫేస్ లైన్ ఏర్పాటు చేసి త్వరలో దేవాలయాలకు విద్యుత్ సరఫరా అందిస్తామని తెలియజేయడం జరిగింది.ఈ సమస్యపై తక్షణమే స్పందించిన ఎమ్మెల్యే మైనపల్లి రోహిత్ రావు కు విద్యుత్ సంబంధిత అధికారులకు కాట్రియాల గ్రామ ప్రజల తరపున ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కమ్మరి రమేష్ చారి,కమల్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ల పట్టివేత

**కుక్క తోకకు రాయి కడితే మారని చందంగా ఇసుక రవాణాదారుల పనితీరు**

**ఫారెస్ట్ అధికారులు కఠిన చర్యలు తీసుకుంటున్నా మారని అక్రమార్కులు**

**ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా, మార్చి 27 (సూర్య రేఖ)** మంచిర్యాల జిల్లా జన్నారం మండలం ఇంధన్ పల్లి రేంజ్ పరిధిలోని అటవి శాఖ అధికారులు ఓ వైపు అక్రమ ఇసుక రవాణా,అక్రమ కలప రవాణాపై కొరడా ఝులిపిస్తూ పట్టుబడిన వారిపై కేసును నమోదు చేస్తున్నప్పటికీ కొంతమంది అక్రమార్కులు ఇసుక,కలప అక్రమ రవాణా మాత్రం ఆపడంలేదు.అధికారులకు పట్టుబడి బయటకు రావడం తిరిగి అదే పని చేస్తుండటం చేస్తున్నారు.కుక్క తోకకు రాయి కట్టిన చందంగా అక్రమార్కులు వ్యవహరిస్తున్నారు.అధికారులు ఎన్ని చర్యలు తీసుకున్నా అక్రమార్కులను నిలువరించలేకపోతున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి.వారి ఆక్రమ దందాలు సాగించడానికి ప్రయత్నాలు చేస్తూనే ఉన్నారు.ఒకరు,ఇద్దరు ఇల్లు కట్టుకోవడానికి రోడ్లు వేయడానికి అనుమతులు తీసుకున్నప్పుడు అధికారులు వారికి మినహాయింపు ఇచ్చారు కానీ అక్రమార్కులు ఇండ్లు కట్టేటటువంటి యజమానుల పేరు,రోడ్లు వేయిస్తున్న కాంట్రాక్టర్ల పేరు చెబుతూ ఇసుక అక్రమ రవాణాకు పాల్పడుతుండడం గమనర్హం.ఇలాంటి అక్రమార్కులు చేసే పనితనం అనుమతి తీసుకొని ఇల్లు కడుతున్న యజమానుల పేరు మంటగొలుపుతున్నారు.అధికారులు ఎంత నిఘా పెట్టిన అక్రమార్కులు అక్రమాలకు కొత్త దారిని ఎంచుకుంటూనే ఉన్నారు.ఇలా అక్రమ ఇసుక రవాణాకు పాల్పడుతూ కొంతమంది ఇసుక దొంగలు కలమడుగు గోదావరి నుండి అక్రమ ఇసుక రవాణా చేస్తూ ఇందన్ పెల్లి ఫారెస్ట్ అధికారులకు పట్టుబడ్డారు.టీజీ19 3577,దాసరి అన్వేష్ తండ్రి సత్యనారాయణ జన్నారం,టీఎస్19టీఆర్7092,తిప్పని విశ్వాస్ తండ్రి చిన్న గంగయ్య బుట్టాపూర్,ఏపీ01ఆర్0755 పిడిని ముజ్జన్న తండ్రి లక్ష్మయ్య కలమడుగు ఈ నెంబర్లు గల ట్రాక్టర్లు అక్రమ ఇసుక రవాణాకు పాల్పడుతుండగా మూడు ట్రాక్టర్లను ఇంధన్ పెల్లి రేంజ్ కార్యాలయానికి తరలించి కేసు నమోదు చేసినట్లు ఇంధన్ పెల్లి అటవీ క్షేత్ర అధికారి కారం శ్రీనివాస్ తెలిపారు.అక్రమ ఇసుక కలప రవాణాకు పాల్పడితే ఎంతటి వారైనా వదిలి పెట్టేది లేదని,రెండు రోజుల క్రితం ఇందన్ పెల్లి గ్రామ ప్రాంతంలో కొత్తగా ఏర్పాటు చేస్తున్న రిసార్ట్ వద్ద కొంతమంది అక్రమంగా ఇతర ప్రాంతాలకు తరలించడానికి సిద్ధంగా ఉంచిన రెండు కలప దుంగలను స్వాధీనం చేసుకున్నట్లు వారం రోజుల క్రితమే అక్రమ ఇసుక రవాణాకు పాల్పడుతున్న మొర్రిగూడకు చెందిన ఉపేందర్ అనే వ్యక్తి చెందిన ట్రాక్టర్ గా గుర్తించారు.ఈ మేరకు స్వాధీనపరచుకొని కేసు నమోదు చేయడం జరిగిందని అధికారులు తెలుపుతున్నారు.ఇందన్ పెల్లి గ్రామం నాయకపుగూడ నుండి అక్రమ కలప,అక్రమ తడకల రవాణా జోరుగా సాగుతున్నట్టు తమకు సమాచారం ఉందని,ఆ గ్రామంపై నిఘా ఏర్పాటు చేసి అక్రమాలకు పాల్పడేటటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు.

# కరీంనగర్ లో వింత దొంగ రెండు బీరు బాటిళ్లు చోరీ

**కరీంనగర్ :** దొంగలు రోజు రోజుకు తెలివి మీరిపోతున్నారు. చోరీలు చాలా జాగ్రత్తగా, తెలివిగా చేస్తున్నారు. దొంతతనాలు చేసేందుకు పక్కాగా ప్లాన్లు వేసుకోవటం చూస్తుంటే ఓరి మీద తెలివి పాడుగానూ అనిపిస్తుంటుంది. చేసేది.తప్పుడు పని కాబట్టి బయటికి అనరు కానీ.. కొన్ని చోరీలు చేసే విధానం, అమలు చేసే ప్లాన్లు, దొరకకుండా ఉండేందుకు తీసుకునే జాగ్రత్తలు చూస్తుంటే.. చాలా మందికి 'అబ్బ ఏం తెలివిరా నాయనా' అనిపిస్తుంటుంది.మరీ అలా అనిపించేది కాకపోయినా.. ఈ దొంగలు కూడా సావు తెలివితేటలే వాడారు ఈ చోరీలో కూడా. మరి వాళ్ల తెలివి తేటలు ఏంటో తెలియాలంటే కరీంనగర్ జిల్లాలో జరిగి వైన్ షాప్ దొంగతనం గురించి తెలుసుకోవాల్సిందే.కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలం మొలంగూర్ క్రాస్ వద్ద దుర్గా వైన్స్‌లో దొంగతనం జరిగింది. ఎప్పటిలాగే ఉదయం సమయంలో దుకాణం తెరవగానే.. పైకప్పుగా వేసిన రేకులకు కత్తిరించి ఉండటం చూసి.. యజమాని షాక్ అయ్యాడు. చుట్టూ చూశాడు. దొంగతనం జరిగిందని గమనించాడు. దీంతో.. వెంటనే పోలీసులకు ఫోన్ చేసి.. అసలు విషయం చెప్పాడు. సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు..వైన్స్‌కు చేరుకున్నారు. చోరీ జరిగిన విధానాన్ని.. ఎంత సరుకు పోయిందన్న విషయాలు పరిశీలించారు.



# ఆస్ట్రేలియా టూర్‌లో సమంత బిజీ బిజీ..

టాలీవుడ్ టాప్ హీరోయిన్‌గా ఓ వెలుగు వెలిగిన సమంత ఇప్పుడు సినిమాలు కాస్త తగ్గించింది. మయోసైటిస్ బారిన పడినప్పటి నుండి కూడా సమంత తన పూర్తి దృష్టి ఆరోగ్యంపైనే పెడుతుంది. ఇక వీలున్నప్పుడల్లా విహార యాత్రలకి వెళుతూ రిలాక్స్ అవుతుంది. ఇప్పుడు సమంత ఆస్ట్రేలియా వెకేషన్ ఎంజాయ్ చేస్తుంది. సిడ్నీ వైల్డ్‌లైఫ్ పార్క్‌లో ఓ రోజంతా సరదాగా గడిపిన సామ్, ఆ అద్భుతమైన క్షణాలను కెమెరాలలో బంధించి సోషల్ మీడియాలో షేర్ చేసింది. ఈ ఫొటోలలో సమంత క్యాజువల్ డ్రెస్‌లో ఉన్నా మరింత క్యూట్‌గా కనిపిస్తుంది. అయితే సమంత అక్కడి అందమైన ప్రకృతిని , జంతువులని చూస్తూ చాలా మురిసిపోయింది. ఆస్ట్రేలియా వెకేషన్ పిక్స్‌లో సమంత బూడిద రంగు ఫుల్ స్లీవ్ చొక్కా, నీలి రంగు జీన్స్ లో మెరిసింది. కౌబాయ్ క్యాప్ స్పెషల్ అట్రాక్షన్. ఇక తన పోస్ట్‌లో ప్రకృతి, జంతువులు, మంచి వైబ్స్! కంగారూలకు ఆహారం ఇవ్వడం నుంచి నిద్రపోతున్న కోలాల వరకు ఇది చాలా ఆనందమైన సమయం! ఆస్ట్రేలియన్ వన్యప్రాణుల కోసం వారు చేసే అద్భుతమైన పునరావాస పనులన్నింటికీ ఏ బృందానికి అభినందనలు అంటూ సమంత తన పోస్ట్‌లో పేర్కొంది. అయితే సమంత పోస్ట్‌కి ఓ నెటిజన్ ఈ ఫొటోలను ఎవరూ తీశారని అడగగా, దానికి సిడ్నీ టూర్ గైడ్ నయోమి అని సమాధానం ఇచ్చింది. అంటే సమంత వెకేషన్ పిక్స్ తీసింది అక్కడి లోకల్ టూరిస్ట్ గైడ్ అని చెప్పుకొచ్చింది. సమంత రాజ్ డీకే దర్శక ద్వయంలోని రాజ్ నిడుమోరుతో ప్రేమలో ఉందని కొద్ది రోజులుగా ప్రచారం జరుగుతున్న నేపథ్యంలో అతనితో కలిసి ఆస్ట్రేలియా టూర్‌కి వెళ్లిందేమో అని నెటిజన్స్ బావిస్తున్నారు. ఇటీవల రాజ్‌తో ఎక్కువగా కనిపిస్తుంది సమంత. రీసెంట్‌గా ఈ జంట ఎంగేజ్మెంట్ కూడా చేసుకుందని, అందుకు సాక్ష్యంగా ఓ డైమండ్ రింగ్ కూడా చూపించారు. గత కొద్ది రోజులుగా వీరిద్దరి గురించి జోరుగా ప్రచారాలు సాగుతున్నా ఇద్దరిలో ఎవరు స్పందించడం లేదు. ఇక సమంత తదుపరి చిత్రం రాజ్–డీకే దర్శకత్వంలో రూపొందుతున్న ‘ది ఫ్యామిలీ మ్యాన్ సీజన్ 3. ఈ సిరీస్ ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకోగా, ఈ ఏడాదే ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇక రాజ్–డీకే దర్శకత్వంలోనే ‘రక్త్ బ్రహ్మాండం: ది బ్లడీ కింగ్‌డమ్’ అనే వెబ్ సిరీస్ రూపొందుతుండగా, అందులోను సామ్ నటిస్తున్నట్టు తెలుస్తుంది. ఇక సమంత స్వయంగా నిర్మిస్తున్న ‘మా ఇంటి బంగారం’ అనే చిత్రంలోనూ ఆమె మెరిసి అలరించనుంది.

## ఆసక్తికరంగా కర్మణ్యే వాధికారస్తే టీజర్...



వర్తమాన నేర ప్రపంచంలో జరుగుతున్న ఘటనల ఆధారంగా వైవిధ్యభరితమైన కథాంశంతో తెరకెక్కిన చిత్రం ‘కర్మణ్యే వాధికారస్తే’ ఈ నేర ప్రపంచంలో జరిగే ఉదంతాలను కర్తవ్యమే దైవంగా భావించే ఒక పోలీసు అధికారుల బృందం ఏవిధంగా ఎదుర్కొంది అనేది ఈ సినిమా కథాంశం. అమర్ దీప్ చల్లపల్లి ఈ సినిమాతో దర్శకుడిగా పరిచయం అవుతున్నాడు. డి.ఎస్.ఎస్. దుర్గా ప్రసాద్ దీనిని నిర్మించారు. శత్రు బ్రహ్మాజీ , ‘మాస్టర్’ మహేంద్రన్ ప్రధాన పాత్రల్లో పోషించిన ఈ చిత్రంలో ఇతర కీలక పాత్రలను పృథ్వీ, శివాజీ రాజా, శ్రీసుధా, బెనర్జీ, అజయ్ రత్నం తదితరులు చేశారు. ఐరా దయానంద్ రెడ్డి ఈ చిత్రంతో పరిచయమవుతున్నారు. విశాఖపట్నం, హైదరాబాద్ లలో చిత్రీకరణ జరుపుకున్న ‘కర్మణ్యే వాధికారస్తే’ చిత్రం ప్రస్తుతం ప్రసాద్ ఫిలిం ల్యాబ్, సారధి స్టూడియోస్ లో నిర్మాణానంతర కార్యక్రమాలు జరుపుకుంటోంది. అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకుని త్వరలో ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు సన్నద్ధమవుతోంది. తాజాగా ఈ విభిన్నమైన యాక్షన్ ఎంటర్టైనర్ నుంచి విడుదలైన టీజర్ ఉత్కంఠభరితంగా నిలిచి సినిమాపై ఆసక్తిని రేకెత్తిస్తోంది. శివకుమార్ పెళ్ళూరు కథ, సంభాషణలు సమకూర్చిన ఈ సినిమాకు గ్యానీ సంగీతం అందించారు.

## గోపీచంద్ కోసం అశోకవనంలో బ్యూటీ

గోపీచంద్ హీరోగా ‘ఘాజీ’ ఫేమ్ సంకల్ప్ రెడ్డి దర్శకత్వంలో ఓ చిత్రం తెరకెక్కనుంది. శ్రీనివాస్ చిట్టూరి నిర్మాతగా ఈ చిత్రం ఇటీవల పూజా కార్యక్రమాలతో మొదలైంది. త్వరలోనే రెగ్యులర్ షూట్‌కి వెళ్లనుంది. అయితే ఈ చిత్రం గోపీచంద్ సరసన హీరోయిన్‌గా రితికా నాయక్‌ని ఎంచుకొన్నారు. బుధవారం ఇద్దరిపై ఫొటోషూట్ నిర్వహించారని తెలిసింది. త్వరలోనే అధికారిక ప్రకటన వచ్చే అవకాశం ఉంది. ‘అశోకవనంలో అర్జున కల్యాణం’ సినిమాతో అలరించింది రితికి. ఆ తర్వాత ఆమెకు పెద్దగా అవకాశాలు రాలేదు. ఇటీవల మొదలైన వరుణ్ తేజ్ 15 చిత్రంలో కథానాయికగా తీసుకున్నారు. ఈ చిత్రానిక ‘కొరియన్ కనకరాజు’ అనే టైటిల్ పరిశీలనలో ఉంది. ఆ సినిమా మొదలైందో లేదో.. మరో ఛాన్స్ కొట్టేసింది రితికా నాయక్. గోపీచంద్ 33వ సినిమా ఇది. సంకల్ప్ దర్శకత్వంలో చారిత్రక నేపథ్యంతో ఈ సినిమా తెరకెక్కనుందని తెలిసింది. 7వ శతాబ్దంలో జరిగిన ఓ యదార్థ సంఘటన ఆధారంగా ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు. విజువల్స్, మేకింగ్ విషయంలో సంకల్ప్ ప్రత్యేక దృష్టిని పెడుతున్నారు. తన కెరీర్‌లోనే అత్యధిక బడ్జెట్‌తో తెరకెక్కిస్తున్నారు. ఇతర విషయాలు తెలియాల్సి ఉంది.





## బాలయ్య సినిమాకి చిరంజీవితో ప్రమోషన్స్.. ఇదెక్కడి ట్విస్ట్..!

90లలో స్టార్ హీరోలుగా చిరంజీవి, బాలకృష్ణ,నాగార్జున, వెంకటేష్ ఉన్నారు. వారి సినిమాలకి ప్రేక్షకులలో మంచి ఆదరణ ఉండేవి. ముఖ్యంగా మాస్ ఆడియన్స్‌ని చిరు, బాలకృష్ణ ఎక్కువగా అలరించేవారు. సంక్రాంతి సమయంలో ఈ ఇద్దరి హీరోల పోటీ మాములుగా ఉండేది కాదు.అప్పుడు మొదలైన ఈ వార్ 2023 సంక్రాంతికి వీరనరసింహారెడ్డి, వాల్తేరు వీరయ్య వరకు కొనసాగింది. మధ్యలో ఈ ఇద్దరు హీరోలు మధ్య చిన్న చిన్న మనస్పర్థలు వచ్చిన కూడా వ్యక్తిగతంగా వారిద్దరి మధ్య ఇప్పటికీ మంచి రిలేషన్స్ ఉన్నాయి. అయితే అప్పట్లో ఇద్దరి మధ్య పోటీ పీక్స్‌లో ఉన్నా కూడా బాలకృష్ణ సినిమాని చిరంజీవి ప్రచారం చేయడం ఇండస్ట్రీని ఆశ్చర్యానికి గురిచేసింది బాలకృష్ణ కెరీర్‌లో అద్భుత కళాఖండంగా నిలిచిన చిత్రం ఆదిత్య 369.. సింగీతం శ్రీనివాసరావు దర్శకత్వంలో గాన గంధర్వుడు ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం సమర్పణలో రూపొందిన ఈ చిత్రం అప్పటి ప్రేక్షకులకి సరికొత్త అనుభూతిని పంచింది. అయితే ఈ సినిమా సమయంలో నిర్మాతలు కాస్త అయోమయానికి గురయ్యారట. సినిమాలో కృష్ణకుమార్ పాత్ర ఎవరు పోషించినా ఫర్వాలేదు గానీ శ్రీకృష్ణదేవరాయలుగా బాలయ్య ఒప్పుకోకపోతే ఆపేయాలని నిర్మాతలు అనుకున్నారట. శ్రీకృష్ణదేవరాయలు పాత్రకు యన్టీఆర్ నటవారసుడైన బాలకృష్ణ మాత్రమే న్యాయం చేయగలరని అందరూ భావించి బాలయ్యని అడగ్గానే ఆయన మరోమాట లేకుండా సినిమాను అంగీకరించారు. సినిమా తెరకెక్కి సూపర్ డూపర్ హిట్ అయింది. ఈ సినిమాకి వచ్చిన క్రేజ్‌ని మరింత పెంచేందుకు గాను మెగాస్టార్ చిరంజీవితో ప్రమోషన్ చేస్తే బాగుంటుందనుకుని నిర్మాతలు భావించారు. ఈ క్రమంలో చిరంజీవిని కలిసి విషయం చెప్పగా సరే అన్నారు. ‘ ఈ సినిమా తెలుగువారికే గర్వకారణం. అందరూ చూసి ఆనందించండి’ అంటూ చిరంజీవి ఇచ్చిన పిలుపు సినిమాకు కనకవర్షం కురిసింది. ఇక ఈ విషయాన్ని అయితే ఇద్దరు హీరోల ఫ్యాన్స్ చాలా గొప్పగా చెప్పుకునే వారు. 34 ఏళ్ళ క్రితం తెలుగు ఇండస్ట్రీని షేక్ చేసిన ‘ఆదిత్య 369’ సినిమా ఏప్రిల్ 4వ తేదీన రీ రిలీజ్ అవుతోంది. ఈ సినిమాని ఇప్పటి సాంకేతిక హంగులతో మరింత గొప్ప అనుభూతిని అందించేలా ముస్తాబు చేసి ప్రేక్షకుల ముందుకు తెచ్చే ప్లాన్ చేస్తున్నారు.

Ediited Printed & Published Mekkonda Premraj on behalf MPR publications and Printed RNI NO:TELTEL/ 2023/89546 Cell No.9397303326,